Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 155, పేజీలు - 08
ఆదివారం, ఆగష్టు 27, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్ సీనియర్ల కథ
# ముగిసినట్టేనా.?
### - టికెట్ దరఖాస్తుల్లో కనిపించని నేతలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఎత్తుగడతో అసెంబ్లీ ఎన్నికలతో బరిలోకి దిగుతోందా.? వృద్ధ కాంగ్రెస్' అన్న అపప్రదను తొలగించుకుని యువనాయకత్వానికి జై కొడుతుందా.? వయసు మళ్లిన నాయకులను ఇంట్లోనే కూర్చోబెట్టి వారి వారసులతో ఎన్నికల సంగ్రామంలో దూకుతుందా.? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. త్వరలో జరుగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సీనియర్ నాయకులను కాదని వారి వారసులను కాంగ్రెస్ రంగంలోకి దింపుతున్నది. ఇదే సమయంలో గడిచిన నాలుగు దశాబ్దాలుగా పార్టీలో చక్రం తిప్పుతున్న సీనియర్ నాయకుల కథ కూడా ముగిసినట్టే కనిపిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా కీలక నేతలుగా ఉన్న రాజకీయ దురంధరులు జానారెడ్డి, గీతారెడ్డి, రేణుకా చౌదరి, వి. హనుమంతరావు, జి.నిరంజన్ వంటి పలువురు నాయకులు టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోకపోవడంతో వీరి రాజకీయ భవిష్యత్‌కు శుభం కార్డు పడ్డట్టేనన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు గాను కాంగ్రెస్ పార్టీ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. శుక్రవారం నాటికి ముగిసిన ఈ ప్రక్రియలో 119 నియోజకవర్గాల నుంచి సుమారు వెయ్యికి పైగా అభ్యర్థులు టికెట్ కోసం ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించారు. కానీ జానారెడ్డి, హనుమంతరావు, గీతారెడ్డి, రేణుకా చౌదరి వంటి నాయకులు దరఖాస్తులు సమర్పించలేదు.

### జానారెడ్డి వారసులకే జై

ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ వచ్చినాక 2014లో కూడా ఎమ్మెల్యేగా గెలిచిన జానారెడ్డి కొంతకాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. 2018లో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి ఓడిపోయిన ఆయన 2020 ఉప ఎన్నికలలో కూడా ఓటమిపాలయ్యారు. అప్పట్నుంచి ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉన్నారు. 1978 నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జానారెడ్డి టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలలో మంత్రిగా కూడా పనిచేశారు. క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నా నాగార్జునసాగర్, మిర్యాలగూడ లలో ఆయనకు మంచిపట్టుంది. దీంతో ఆయన వారసత్వాన్ని కుమారులకు అప్పగించేందుకు సిద్ధమవుతున్నారు. నాగార్జునసాగర్ నుంచి జానారెడ్డి చిన్న కుమారుడు జైవీర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. 2020 ఉపఎన్నికలలో ఓటమి తర్వాత జైవీర్ రెడ్డి ఇక్కడే మకాం వేసి ప్రజలతో మమేకమవుతున్నారు.

### బరిలో లేని గీతారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లాలో కీలకనేత అయిన గీతారెడ్డి కూడా ఈ ఎన్నికలలో పోటీ 6లో ▶

## చంద్రుడిపై శివశక్తి
### - ల్యాండర్ దిగిన చోటుకు పేరు
- బెంగళూరులో ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు
- చంద్రయాన్ - 3 దిగిన ప్రదేశానికి పేరు పెట్టిన మోదీ
- విదేశీ పర్యటన ముగించుకుని నేరుగా వెళ్లిన ప్రధాని



**బెంగళూరు :** చంద్రయాన్ 3 విజయవంతం అయిన సమయంలో విదేశాల్లో ఉన్న ప్రధానమంత్రి భారత్ చేరుకున్నారు. దీంతో ఆయన నేరుగా కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉన్న ఇస్రో ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్ కావడంలో కీలక పాత్ర పోషించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకు మోదీ బెంగళూరుకు వెళ్లారు. అక్కడ ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్ సహా ప్రాజెక్టులో పాల్గొన్న శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధాని మోదీ అభిమానులకు అభివాదం చేశారు. అక్కడి నుంచి నేరుగా పీణ్యలోని ఇస్రో కేంద్రానికి వెళ్లి శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా చంద్రయాన్ 3 ప్రయోగం తీరును అందులో ఉన్న పరికరాల గురించి ప్రధాని మోదీకి ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ 6లో ▶

## ఇప్పుడే ముఖ్యమంత్రి కావాలి
# అనుకునేవాడు మూర్ఖుడు
### - బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కావాలి అనుకోవడం మూర?త్వమని తెలంగాణ బీజేపీ పూర్వ అధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడే ముఖ్యమంత్రి కావాలి అనుకునేవాడు మూరు?డని తాను ముఖ్యమంత్రి కావాలని అనుకోవట్లేదని స్పష్టం చేశారు. ములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే తానే సీఎం అవుతానని భావించడంలేదని, అలా ప్రచారం చేసుకోవడం కూడా సరికాదన్నారు.

### గవర్నర్‌కు భయపడుతున్నకేసీఆర్

గవర్నర్ తమిళసైకి ముఖ్యమంత్రి కేసీఆర్ భయపడుతున్నాడని కరీంనగర్ ఎంపీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా వేములవాడకు చేరుకున్న ఆయన పలు రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేలతో ముందుగా 6లో ▶

## వైసీపీ నేతల వంద రోజుల
# బస్ యాత్ర
### - భారీ ప్రచార కార్యక్రమం రెడీ




### ద్వితీయ శ్రేణి నేతలతో బస్సు యాత్రలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ నేతలందరూ వంద రోజుల పాటు ప్రజల్లో ఉండేలా ప్రత్యేక కార్యక్రమన్ని ఆ పార్టీ హైకమాండ్ రెడీ చేసింది. ప్రస్తుతం పార్టీ పునర్ వ్యవస్థీకరణపై దృష్టికేంద్రీకరించారు. - జిల్లా పార్టీ అధ్యక్షులు, నూతన కార్యవర్గాలను ఎంపికచేశారు. ఈనెలాఖరులోగా మండల కమిటీలను నియమించడం పూర్తి చేయనున్నారు. ఈ కమిటీలు పూర్తి కాగానే ప్రతి జిల్లాలోనూ ఆయా జిల్లా అధ్యక్షుడి నేతృత్వంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో బస్ యాత్రను నిర్వహించాలని నిర్ణయించారు. బస్ యాత్రను కొత్తగా ఎంపిక చేసిన మండల కన్వీనర్లు, కార్యవర్గం వారివారి మండల పరిధిలో ఏఏ గ్రామాల మీదుగా సాగాలన్న దానిపై రోడ్ మ్యాప్ జిల్లా పార్టీకి ఇవ్వనుంది. ఈ సారి బస్ యాత్రలో భాగంగా జిల్లా పార్టీ వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించనున్నారు. బస్సు యాత్రతో పాటు ఐప్యాక్ టీం కూడా ఆయా మండలాల్లోని పరిస్థఇతుల్ని విశ్లేషించి రాష్ట్ర పార్టీకి ఒక నివేదిక అందజేస్తుంది. వీటన్నింటినీ క్రోడీకరించిన మీదట ఆ మండలంలో ఏ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలో స్పష్టత రానుంది. జిల్లా పార్టీ బస్ యాత్ర నెల రోజులపాటు జిల్లా మొత్తం పర్యటించి నిత్యం ప్రజల్లో పార్టీ కార్యక్రమాలు ఉండేలా చర్యలు తీసుకుంటోంది.

### వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో భారీ ప్రచార కార్యక్రమం


వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో సోషల్ మీడియాలో ఇప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీనికి సమాంతరంగా బస్ యాత్ర జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు పూర్తయ్యేలోగా మరో కార్యక్రమాన్ని తెరమీదకు తీసుకొచ్చేలా ఐప్యాక్ కార్యాచరణ రూపొందిస్తోంది.ఆగస్టు నెలాఖరులోగా మండల కమిటీలు పూర్తికాగానే వై ఏపీ నీడ్స్ జగన్, పార్టీ జిల్లా అధ్యక్షుల బస్ యాత్రలు ప్రారంభం కానున్నాయి. ఇవి పూర్తయ్యేలోగా మరో కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఇలా సెప్టెంబరు నుండి నవంబరు వరకూ వివిధ కార్యక్రమాలతో నిత్యం ప్రజల మధ్యే ఉండేలా కార్యాచరణ సిద్ధమౌతోంది. సజగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల విజ్ఞప్తుల కారణంగా మరో మారు నిర్వహించాలని నిర్ణయించినట్లుగా 6లో ▶

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని
# వైసీపీ బ్లాక్ మెయిల్ పాలిటిక్స్
### - ఎక్కడికక్కడ విధ్వంసం
- టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన చంద్రబాబు
- జగన్ ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోందని విమర్శలు
- మరో ఆర్నెల్లలో జగన్ ఇంటికి పోవడం ఖాయమని వెల్లడి
- హామీల అమలుపై వైసీపీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు తమతో కలిసి రావాలని పిలుపు



అమరావతి (ప్రశ్న న్యూస్) సీఎం జగన్ పని అయిపోయిందని, మరో ఆరు నెలల్లో ఇంటికి పోవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో తప్పుడు సర్వేలతో వైసీపీ ప్రజలను మభ్యపెడుతోందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. తన 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. 6లో ▶

# వారం తరవాతే నిర్ణయం
### - మైనంపల్లి టోన్ మారిపోయిందా?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వారం రోజుల పాటు మల్కాజిగిరి నియోజకవర్గంలో పర్యటించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని బీఆర్ఎస్ నేత మైనంపల్లి హన్మంతరావు ప్రకటించారు. మేడ్చల్ జిల్లా దూలపల్లిలోని ఆయన నివాసానికి పెద్దఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తన కుమారుడు రోహిత్‌కు మెదక్ అసెంబ్లీ టికెట్‌ను నిరాకరించడంతో అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో మైనంపల్లి చర్చించారు.

### వివాదాస్పద వ్యాఖ్యలను తగ్గించిన మైనంపల్లి

అనుచరులతో సమావేశం తర్వాత మైనంపల్లి మీడియాతో మాట్లాడారు. 6లో ▶

## తప్పతాగి సీఐ వీరంగం
### - కూరగాయల వాహనాన్ని ఢీకొట్టిన సీఐ - తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో దారుణం చోటు చేసుకుంది. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఓ పోలీసే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ వ్యక్తి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడానికి కారణం అయ్యారు. పూటుగా మద్యం సేవించిన ఓ సీఐ కారు నడుపుకుంటూ వెళ్లి ఓ కూరగాయల వ్యాన్ ను ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎదురుగా వస్తున్న వాహనంలోని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమాండ్ కంట్రోల్ సీఐ శ్రీనివాస్ తప్ప తాగి కారు నడిపారు. 6లో ▶

# చేవెళ్ల సభలో కాంగ్రెస్ డిక్లరేషన్
- తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేశారన్న ఖర్గే
- సోనియా గాంధీతో ఫోటో దిగి ఆ తర్వాత మనసు మార్చుకున్నారని విమర్శ
- క్రెడిట్ ఒక్కరే తీసుకున్నారని విమర్శలు గుప్పించిన ఏఐసీసీ చీఫ్
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 12 సూత్రాలను అమలు చేస్తామని హామీ
- ప్రజాస్వామ్య దేశం వల్లే తాను అధ్యక్షుడినయ్యానన్న ఖర్గే
- బీజేపీ, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటాయ్.. లోపల మంతనాలు జరుపుతాయని ఆరోపణ

6లో ▶





# ఫోటోలు, రీల్స్ బంద్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వివిధ భద్రతా బలగాల్లో పనిచేసే వారు యూనిఫామ్‌లలో, ఆఫీసులు, పని ప్రదేశాల్లో ఫోటోలు దిగడం, రీల్స్ చేయడం వాటిని సోషల్ మీడియాలో ఉంచుతున్నారు. అయితే ఇవే ఇప్పుడు ప్రత్యర్థి దేశాలకు ఆయుధాలుగా మారుతున్నాయి. ఆ ఫోటోలు, వీడియోల ఆధారంగా వారికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో మహిళలను ఎరగా వేసి దేశ రహస్యాలు, కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో కేంద్ర ప్రభుత్వ బలగాల ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ నేపథ్యంలోనే దీనికి అడ్డుకట్ట 6లో ▶

- సిబ్బందికి హెచ్చరికలు జారీ చేసిన భద్రతా బలగాలు
- ఆన్‌లైన్‌లో ఫొటోలు పెట్టొద్దు, రీల్స్ చేయొద్దని ఆదేశాలు
- హనీట్రాప్ కేసులు పెరుగుతుండటంతో హెచ్చరికలు

# సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రం సుభిక్షం: మంత్రి మల్లారెడ్డి

## 11వ వార్డ్ లో కౌన్సిలర్ వెంకట్ రమణ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





జవహర్ నగర్( ప్రశ్న న్యూస్) సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని 11వ వార్డులో 11 వ వార్డ్ కౌన్సిలర్ డా. గురువెల్లి వెంకటరమణారావు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు అయన శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి కి స్థానిక కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలన తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల కోసం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న పేదలందరకి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు టీఆర్ఎస్ కండువా కప్పుకుంటున్నారన్నారు. దమ్మైగూడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతానన్నారు. 11వ వార్డ్ను అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్న కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ ఛైర్మెన్ నరేందరరెడ్డి, నరహరిరెడ్డి, వసుపతి రమేష్ గౌడ్, శ్రీహరి గౌడ్, యాదగిరి గౌడ్, నాగపూరి భాస్కర్, కిరణ్ గుప్తా, కమిషనర్ రాజమల్లయ్య , డి ఈ చిరంజీవి, కౌన్సిలర్లు కమిటీ సభ్యులు వార్డ్ ప్రెసిడెంట్ చిందం మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్,దూల్ల సురేంద్రనాథ్రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్, విగ్నేష్, సుధాకర్ రావు,జనరల్ సెక్రటరీ కిషన్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సూరంపూడి సుజాత, అధ్యక్షురాలు సరిత, జయ, బృందావన్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని అబ్కారి శాఖకు 8.24 కోట్ల ఆదాయం

## భారీగా పెరిగిన ఆశావాహులు



మంథని( ప్రశ్న న్యూస్) 2023 - 24,2024- 25 సంవత్సరాలకు గాను మంథని అప్కారి శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. 2021లో మద్యం దుకాణాలు దక్కించుకున్న వారి గడువు 2023 నవంబర్ తో ముగుస్తుండడంతో ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఆగస్టు నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. మంథని అబ్కారి శాఖ సర్కిల్ పరిధిలో 15 మద్యం దుకాణాలు ఉండగా 2021-23 సంవత్సరాలకు గాను 204 అప్లికేషన్లు వచ్చాయి. మద్యం దుకాణాల నిర్వహణలో భారీగా ఆదాయం వస్తుందని ప్రచారంలో ఉండడంతో ఈసారి మద్యం దుకాణాలకు పోటీపడి మరీ దరఖాస్తులు చేసుకున్నారు. 2023-25 సంవత్సరాలకు గాను ఈసారి మంథని అప్కారి సర్కిల్ లో 15 షాపులకు 425 అప్లికేషన్లు వచ్చాయి. దీంతో అప్లికేషన్ డిపాజిట్ కింద మంథని సర్కిల్ అబ్కారి శాఖకు 8.24 కోట్ల ఆదాయం సమకూరింది. నవంబర్ చివరి వరకు గతంలో దుకాణాలు పొందిన వారికి అవకాశం ఉండగా కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు 2023 డిసెంబర్ 1 నుంచి కొత్త షాపులను నిర్వహించనున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మ్యాడం బాలకృష్ణ



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) పాపన్నపేట మండల్ తమ్మాయిపల్లి గ్రామంలో గొల్ల రవి కాంగ్రెస్ నాయకుడు నిన్న రాత్రి ప్రమాదవశత్తు మరణించడం జరిగింది అక్కడ ఉన్న నాయకులు విక్కీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం బాలక్రిష్ణ కి చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు విక్కీ, డీలర్ శ్రీను, రాజశేఖర్ రెడ్డి, గొల్ల ప్రసాద్ సాయిలు మల్లేశం ధరావత్ లక్ష్మణ్ ధరావత్ గోపాల్ ద్వారా మ్యాడం బాలక్రిష్ణ ఆర్థిక సహాయంతో వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు ఇందులో పాపన్నపేట మండల్ ఎస్టి సెల్ అధ్యక్షులు విట్టల్ నాయక్, మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, ముచ్చ బాగేష్, రాజు, ఉషయ్య, రమేష్, రవి, మల్లేశం, మోష, గణేష్, సునీల్, లక్ష్మణ్, ఎల్లప్ప, శ్రీను, ముచ్చ నర్సింలు, యోసేపు, భాగయ్య, చిన్న దుర్గయ్య, రాములు, జాకార్య తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లే ప్రజా గర్జన సభకు బయలుదేరిన

## కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం వ్యాప్తంగా పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వస్తున్నందువలన కొల్చారం మండలం నుండి భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం తెలంగాణ ప్రజలు చెపుతారని వారు తెలిపారు మరియు రానన్న ఎన్నికలలో తెలంగాణలో అధికారం కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాసరెడ్డి భీమ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం యువజన మాజీ అధ్యక్షుడు పుల్లబోయిన దుర్గేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు బహిరంగ సభలో పాల్గొన్నారు.

# వివిధ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన..!!

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి..!!!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కుమ్మరి నవీన్,కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి అదే గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన నాగులగారి దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల వైపే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజల కోసం నిరంతరం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని వారు తెలిపారు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టమన్నారు ఈ తెలంగాణ వచ్చినప్పటినుండి పేదలను పట్టించుకోవడం పూర్తిగా మర్చిపోయిందన్నారు , తదుపరి కొల్చారం మండలం జలాల్ పూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోండ్ల శ్రీకాంత్ మృతదేహానికినివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా పోతిరెడ్డిపల్లి తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయాన్ని సందర్శించడం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పోతిరెడ్డిపల్లి తండాలో ఇటీవల మరణించిన శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసిన టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజారెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్, స్టేట్ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు మురళీధర్ పంతులు పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్,యువజన కాంగ్రెస్ నియోజవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ,మండల వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్రమ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్యా సార్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కంగారి రవీందర్ గౌడ్, అల్తప్,అప్పు,కొప్పుల యేసు రాజు,యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ ముత్తయ్య, డకగౌడ్,సత్యం, తదితులు పాల్గొనరు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి లోగల మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ట్రస్ట్ మెంబెర్స్ పూరషోత్తం, రామప్రభు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారితో పాటు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ ఉషారాణి తో కలిసి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మహిళ నాయకురాళ్ళు



మంథని( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మహిళ నాయకురాళ్ళు ఆవు నూరి పద్మ, మంథని ఝాన్సీ, తోంబురపు లింగమ్మ, కొట్టే పుష్ప బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. వీరికి అస్సాం థౌర ఎమ్మెల్యే సుశాంత్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన మహిళలకు బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సునీల్ అన్నతో కలసి పనిచేయాలనే ఉదేశ్యంతో పార్టీలో చేరుతున్నట్టు వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, సీనియర్ నాయకులు వేల్పుల సత్యం,కోరబోయిన మల్లిక్,ఎడ్ల సదశివ్, బోసెల్లి శంకర్ బీజేవైఎం మండల అధ్యక్షులు బుర్ర రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన భరతనాట్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై కి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి కుమారి అనఘా జి ఎస్ తన ప్రదర్శనలో భోగీన్ద్ర శయనం, దేశ్ తిల్లాన, సరసాలాడి దెందుకు అంశాలను చక్కని అభినయం తో అలరించింది. సాహితి అజ్జరపు శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి , మూషిక వాహన, హరివారసనం, జతిస్వరం, శంకరాభరణం, ముద్దుగారే యశోద, నటేశ కౌతం, తాండవం, తిల్లాన అంశాలను శ్రీమతి సాహితి అజ్జరపు, నైషా, నాగ వైష్ణవి, రేష్మి మీనన్, ఆయుషి, తనిష్క మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.


# నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు

## చలో ఇందిరాపార్క్ - హైదరాబాద్



మంథని( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు సాధన కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం నేడు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆత్మకూరు నిర్వహించడం జరుగుతున్నదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో చేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఈ విషయాన్ని చేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ పాసులు, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలలో 20 శాతం కోటా కేటాయించాలన్నారు. రాబోయే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలన్నారు. తెలంగాణలోని పరిశ్రమలన్నింటిలో తెలంగాణ ప్రాంత వాసులకే 90 శాతం ఉద్యోగ అవకాశాలు కేటాయించాలన్నారు. హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరుగుతున్నటువంటి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకి తెలంగాణ ఉద్యమకారులు అందరు హాజరై విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, జిల్లా కార్యదర్శి కాసిపేట సాంబయ్య, సలహాదారు పల్లె రాజయ్య, జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, మండల నాయకులు రోడ్డ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల దేవస్థానం ఏఈఓలు హరిదాసు, మోహన్, స్వాగతం పలకడం జరిగింది. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా మంత్రి కుటుంబ సభ్యులు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట సహాయ కార్య నిర్వహణ అధికారి లు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

# గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర



శేరిలంగంపల్లి (ప్రశ్న న్యూస్)అభయాంజనేయ స్వామిని దర్శించుకొని పాదయాత్ర మొదలు పెట్టిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో వందలాదిమంది భారతీయ జనతా పార్టీలో చేయడం జరిగింది ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మొదలుపెట్టిన యాత్ర శనివారం మదీనాగూడ లో ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాదయాత్రలో పాల్గొన్న బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ హాయంలో స్థానిక ప్రజాప్రతినిధుల పనితీరు వల్ల ప్రజలు విసుగెత్తి ఉన్నారని పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని తెలుపుతూ సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని అవకాశమిస్తే ప్రజా రాజ్యాంగ పాలన వస్తుందని తెలియజేశారు. కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మీరు చూపిస్తున్న ప్రేమ అభిమానం ఎప్పటికీ మరువలేనిదని ఇక నుండి మీ సమస్యలు చూసుకోవడానికి మీకు సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పిస్తే అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రజా సమస్యలపై గొంతెత్తి కొట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ రావు, రాఘవేంద్రరావు, నాగుల్ గౌడ్, యాదగిరి ముదిరాజ్ సత్యనారాయణ ,రమేష్, సురేష్ యాదవ్, రాజేష్ గౌడ్, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హరితహారం కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ ఎంపీటీసీ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట ఒకరోజు ఒక కోటి మొక్కలు కార్యక్రమం సందర్భంగా శనివారం నాడు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాపన్నపేట మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మరియు జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఆవరణలో ఈరోజు మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుమూర్తి ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ ఆప్షన్ మెంబర్ గౌస్ ఎంపీడీవో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వారి సిబ్బంది కాలేజీ విద్యార్థినులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు లోకల్ ఈవో నరేష్ వారి సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మళ్లీ తెరపైకి కావేరి వివాదం

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలు తలనొప్పిగా తయారయ్యాయి. కర్నాటక తమిళనాడు రాష్ట్రాల మధ్య కావేరి జలాల వివాదం చిరకాలంగా ఏటా రగులుతూనే వుంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదం, కృష్ణ నదీ లోయ బయటనున్న రాయలసీమకు నీరు మళ్ళించుకుపోడంపై పేచీ తెలిసినవే. జల వనరుల పంపిణీపై నియమించే ట్రిబ్యునళ్ళ తీర్పులు వెలువడడానికి ఏళ్ళూ పూళ్ళూ పట్టిపోడం, అవి వెలువడ్డ తర్వాత కూడా వివాదంలోని రాష్ట్రాలన్నింటికీ అంగీకారం కాకపోడం చిరకాలంగా కొనసాగుతున్న సమస్యే. కావేరి జలాల విషయంలో కర్నాటక తమిళనాడు మధ్య తాజాగా వివాదం రగులుతున్నది. వర్షాలు తగినంతగా కురిసి నదిలో నీరు పుష్కలంగా వున్నప్పుడు ఏ పేచీ తలెత్తదు. అంతా ప్రశాంతంగా వుంటుంది. కాని ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురవకుండా నదిలో లోటు ఏర్పడినప్పుడే రగడ ఏర్పడుతుంది. ఈ ఏడాది కర్నాటకలో లోటు వర్షపాతం వల్ల కావేరిలో ప్రవాహం తగ్గిపోయిందని సమాచారం.జూన్ నుంచి ఆగస్టు 17 వరకు 587.9 మి.మీ వర్షం కురవాల్సి వుండగా, 499.4 మి.మీ మాత్రమే పడిందని చెబుతున్నారు. రుతుపవనాల వైఫల్యం వల్ల ఈ ఎద్దడి సంభవించిందని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కర్నాటక నుంచి తగినంతగా నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయాలంటూ తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానితో కర్నాటక కూడా అత్యున్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలు చేసింది. ఏటా వివాదం తలెత్తినప్పుడల్లా తాత్కాలిక పరిష్కారాలతో సరిపుచ్చుకోడం వల్ల ఈ పేచీ మళ్ళీ మళ్ళీ రగులుతున్నది. రోజుకి 24000 క్యూసెక్కుల కావేరి నీటిని విడుదల చేసేలా కర్నాటకను ఆదేశించాలని తమిళనాడు సుప్రీంకోర్టును కోరింది. మామూలు వర్షపాతం కురిసి కావేరిలో ప్రవాహం బాగా వున్నప్పుడు తమిళనాడు ఈ విధంగా కోరడం న్యాయమవుతుంది గాని ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా వుందని కర్నాటక న్యాయస్థానానికి తెలియజేసింది. ఈ ఏడాది నదిలో 28.849 టిఎంసిల నీరు లోటుగా వుందని వివరించింది. తమిళనాడులో సాధారణ వర్షపాతం రికార్డయినప్పటికీ కర్నాటకను లోటు పీడిస్తున్నదని చెబుతున్నారు.తమిళనాడుకు రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని 15 రోజుల పాటు విడుదల చేయాలని కావేరి జల నిర్వహణ సంస్థ కర్నాటకను ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని కర్నాటక వేడుకొన్నది. ఈ నేపథ్యంలో ఈ వివాదంపై విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రకటించింది. తమిళనాడు 69.777 టిఎంసిల నీటిని దుర్వినియోగం చేస్తున్నదని కర్నాటక న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. సుప్రీంకోర్టు విచారణలో ఏమి తేలుతుందో, దాని తీర్పు ఎలా వుంటుందో అనేదానిని పక్కనపెడితే ఈ వివాదం రాజకీయ మలుపులు కూడా తిరగడం గమనించవలసిన విషయం. తమిళనాడు పాలక పక్షం డిఎంకె, కర్నాటక అధికార పక్షం కాంగ్రెస్ ప్రతిపక్ష కూటమి 'ఇండియా'లో భాగస్వాములు కావడం వల్ల సిద్దరామయ్య ప్రభుత్వం తమిళనాడు పట్ల అనుకూలంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నదని కర్నాటక ప్రతిపక్షాలు బిజెపి, జెడి(ఎస్) ఆరోపించాయి. బెంగళూరులో జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక సానుకూల పరిణామం. కర్నాటక రాజకీయ పక్షాలన్నీ ప్రధాని మోడీని కలిసి కావేరి నదీ జలాల పంపిణీకి సంబంధించి వాస్తవ పరిస్థితులను ఆయనకు వివరించాలని అఖిల పక్షం నిర్ణయించింది. ఈ విషయంలో సహకారం అందించడానికి బిజెపి అంగీకరించిందినదిలో నీరు తక్కువైన సంవత్సరాల్లో పంపిణీ విషయమై ఒక శాస్త్రీయమైన పద్ధతిని రూపొందించాలని కర్నాటక కోరుతున్నది. కావేరి నది కర్నాటకలోని తలకావేరిలో పుట్టి బంగాళాఖాతంలో కలుస్తున్నది.

ఈలోగా తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ప్రవేశిస్తుంది. ఎక్కువ భాగం తమిళనాడులోనే ప్రవహిస్తుంది. ఆ పొడుగునా ఆ రాష్ట్రంలో పంటలకు ప్రధాన ఆధారమవుతున్నది. అందుచేత కర్నాటక తమిళనాడు మధ్య కావేరి వివాదం తరచూ నిప్పులు చెరుగుతూ వుంటుంది. దేశంలోని అంతర్రాష్ట్ర నదులన్నింటికీ అన్ని సీజన్లకు వర్తించేలా వివాద పరిష్కార పటాలను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నదుల్లో ప్రవాహం తగ్గినప్పుడు పరీవాహక రాష్ట్రాల మధ్య అనుసరించదగిన ఖచ్చితమైన పరిష్కారాన్ని నిర్దేశించాలని కోరుతున్నారు. ఇది తప్పనిసరిగా అనుసరించదగినది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలపై పార్లమెంటు రెండు చట్టాలు చేసినప్పటికీ, ట్రిబ్యునళ్ళ ఏర్పాటుకు అవకాశాలున్నప్పటికీ పరీవాహక రాష్ట్రాల మధ్య పేచీలు నిరవధికంగా కొనసాగడం ఆందోళనకరం.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లవర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు - టీ స్పూనుబీ కారం - టీ స్పూనుబీ పసుపు - టీ స్పూనుబీ ఉల్లి పొడి - అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి - అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ - చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే - తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా



స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె - టేబుల్ స్పూనుబీ జీలకర్ర - టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు - 4బీ అల్లం తురుము - టీ స్పూనుబీ బంగాళ దుంపలు -2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు - అర టీ స్పూనుబీ మిరప కారం - అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి - టీ స్పూనుబీ కరివేపాకు - 2 రెమ్మలుబీ ఉప్పు - తగినంతబీ క్యాలీఫ్లవర్ - చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు - టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు - మూడు కప్పులుబీ ఆవాలు - ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు - అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం - 2 టేబుల్ స్పూన్లుబీ కారం - 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె - పావు కేజీబీ పసుపు - పావు టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు - 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి



నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ - 1 స్లైసుబీ వెన్న - 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ



ఉల్లి తరుగు - కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు - కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు -2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ - 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి - టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) - 2 కప్పులుబీ పాలు- కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు - చిటికెడుబీ ఉప్పు -



తగినంతబీ మిరియాల పొడి - 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ - చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద - టీ స్పూనుబీ ధనియాల పొడి - టీ స్పూనుబీ ఉప్పు -తగినంతబీ నూనె -తగినంతబీ గోధుమపిండి - 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా



కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి



పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ - 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు - 3 రెమ్మలుబీ మైదా పిండి - 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి - 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ - 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం - 2 టీ స్పూన్లుబీ గరం మసాలా - ఒక టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ పసుపు - పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద - రెండు టీ స్పూన్లుబీ నూనె - వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.


**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ - అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి - పావు కేజీబీ బియ్యప్పిండి - 50 గ్రా.బీ పచ్చి మిర్చి - 7బీ మిరప కారం - అర టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ నూనె - 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర - అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు - 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా - పావు టీ స్పూనుబీ నీళ్లు - తగినన్నిబీ నూనె - వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి

తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ - 1బీ మైదా పిండి - కప్పుబీ కార్న్ ఫ్లోర్ - కప్పుబీ పచ్చి మిర్చి - 6బీ అల్లం తురుము - టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద - టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ ఉల్లి తరుగు - కప్పుబీ ఉడికించిన బఠాణీ - కప్పుబీ సోయా సాస్ - టీ స్పూనుబీ అజినమోటో- అర టీ స్పూనుబీ



నూనె- డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు - పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి



చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

# ఏడుచర్లపల్లి పంచాయతీలో

# కోటి మొక్కలు నాటే కార్యక్రమం

**కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా**

**మొక్కలు నాటిన సర్పంచ్ వాసం మల్లీశ్వరి**



వాజేడు(ప్రశ్నన్యూస్)వాజేడు మండలంఏడుచర్లపల్లి గ్రామపంచాయతీలో గల పల్లె ప్రకృతి వనంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపును ఉద్యమంగా చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం మరో బృహత్ కార్యాచరణకు సిద్ధమైంది. కోటి మొక్కలను నాటే కార్యక్రమం ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో కోటి వృక్షార్చన భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలంఏడుచర్లపల్లి పంచాయతీలో పల్లె ప్రకృతి వనంలో మొక్కలను నాటిన సర్పంచ్ వాసం మల్లేశ్వరి పంచాయతీ సెక్రెటరీ ఫారెస్ట్ బీట్ అధికారులు వాసం ఆదినారాయణ మాచర్ల నరసింహారావు చెన్నం వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది ఏడుచర్లపల్లి గ్రామస్తులతో కలిసి కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వాసం మల్లీశ్వరి వాసం ఆదినారాయణ మంచిర్ల నరసింహారావు పంచాయతీ సెక్రెటరీ.చెన్నం వెంకటేశ్వర్లు ఎంపీటీసీ సందు గొందు లింగయ్య ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గ్రామస్థులు, బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ కి భారీ షాక్

**బిఆర్ఎస్ పార్టీ వైపు బిజెపి నాయకుల చూపు**

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో చర్చలు జరిపారని త్వరలోనే నియోజకవర్గము నుండి భారీగా బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు బిజెపి నాయకులు చేరేందుకు సిద్ధమైనట్టు సమాచారం.

## రాష్ట్రమంతటా కోటి మొక్కల పెంపకం నిర్వహిస్తున్నారు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో కోటి మొక్కల అర్చన కార్యక్రమం లో భాగంగా ఆదర్శ పాఠశాల ఆవరణలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాలరాజ్ ఆధ్వర్యంలో 1000 మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుంది మొక్కల్ని నాటి నీరు పోసి పెంచి పెద్ద చేస్తే మంచి బహుమతి దొరుకుతుంది అని ఆయన అన్నారు. ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ మొక్కలు నాటడమే కాదు అవి వృక్షాలు అయ్యేంతవరకు సంరక్షణ చేయాలని అలా చేయలేని పక్షంలో మొక్కలు మొక్కలు గానె ఎండిపోతాయి డబ్బులు వృధా అవుతాయి కావున బాధ్యత ఉన్నవారు తప్పక తమ కర్తవ్యం నిర్వహిస్తూ వాటిని వృక్షాలుగా మార్చినప్పుడే మన భూమిపై వాతావరణం సమతుల్యంలో ఉంటుంది వర్షాలు సరైన సమయంలో పడతాయి పంటలు సరిగా పండుతాయి అని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలోఎంపీడీవో లక్ష్మణ్, విడిసి చైర్మన్ అరుగుల రాజేశ్వర్, సొసైటీ డైరెక్టర్ పోతరాజు, ఇర్ఫాన్, రైతుబంధు రాజ్పాల్ ఉప సర్పంచ్ భరత రాణి ,నజీర్, కో ఆప్షన్ నెంబర్ మసీద్, సురేష్, ఫారెస్ట్ అధికారులు, ధర్పల్లి గ్రామపంచాయతీ సిబ్బంది సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## సమాన పనికి సమాన వేతనం పైన సమావేశం



డిచ్పల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది సమస్యల రెగ్యులరైజేషన్ పదోన్నతులు సమాన పనికి సమాన వేతనం పైన సమావేశం నిర్వహించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం తరఫున బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధ నేతర సిబ్బందిని ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని వీళ్లను రెగరేజ్ చేయాలని కోరుకుంటున్నాం ఈ అంశాన్ని మానవీయ కోణంలో ఆలోచించి త్వరితగతిన పరిష్కరిస్తారని దీన్ని సీఎం దృష్టి కి స్థానిక ప్రజా ప్రతినిధి అయినటువంటి కవితక్క బాజిరెడ్డి గోవర్ధన్ స్థానిక ఎమ్మెల్యే మినిస్టర్ ప్రశాంత్ రెడ్డి అఖిలపక్ష రాజకీయ నాయకులు అందరు కూడా మానవీయ కోణంలో ఈ దృష్టిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తొందరగా పరిష్కారం జరిగే విధంగా చూడాలని మేము కోరుకుంటున్నాం ఇది తొందరగా గాని పక్షంలో సుప్రీంకోర్టు అదేవిధంగా రాజ్యాంగం పరంగా ఆర్టికల్ 39 ప్రకారం సమాన పనికి సమాన వేతనం వీళ్ళకు వేతనాలు ఇవ్వాలని ఇక నుంచి దీనికి సంబంధించిన తీర్మానాలు యూనివర్సిటీ అత్యున్నత అంతిమ నిర్ణయం నిర్ణయం బాడీ అయినటువంటి ఈసీ బాడీ ఈ నిర్ణయాన్ని తీసుకొని ప్రభుత్వం అనుమతి తీసుకుని వీళ్ళకి సమాన పనికి సమాన వేతనం ఇప్పిస్తే వీళ్ళ జీవితాల్లో వెలుగుల స్థాయి వీళ్ళు యూనివర్సిటీ నమ్ముకుని వీళ్ళ కుటుంబాలు చాలిచాలని జీతాలతో దీనికి సేవ చేస్తూ దీనిపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు కాబట్టి దీనిపైన యూనివర్సిటీ అధికారులు అదేవిధంగా ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించాలని మేము కోరుకుంటున్నాం ఇందులో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, తెలంగాణ బోధ నేత రా అధ్యక్షుడు సిబ్బంది అధ్యక్షుడు బట్టు సురేష్ , బికోజి, డి ఆర్ రవీందర్ నాయక్, బాబురావు, సుధీరు, సతీష్ గులాం తదితరులు పాల్గొన్నారు.

# సమయం లేదు మిత్రమా, జీఎస్ ఇస్తే ఓకే,లేదంటే బరిలో

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో రోజుకో రసవత్తరమైన ఆట చోటుచేసుకుంది.నిన్నటి దాకా నాలుగురు,ముగ్గురు బరిలో ఉన్నారు.నే డు ఇద్దరు అసోసియేషన్ కమిటీ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు.కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది.మొన్న మార్కెట్ పెద్దలు సమావేశం అయ్యి వర్గ పోరు వద్దు మార్కెట్ అభివృద్ధేముద్దు అనే ఎజెండా తో ఒక్కటైన్నారు.తిరుగు లేని వ్యక్తి గా తలసాని శంకర్ యాదవ్ ప్రత్యర్థి కి గట్టిపోటీతో బరిలో ఉన్నారు.బోయిన్పల్లి మార్కెట్లో నూట కి తొంభై శాతం తలసాని శంకర్ యాదవ్ వైపు మద్దతు తెలుపగా, ప్రత్యర్థి మాత్రం గట్టి నమ్మకంతోబరిలో ఉండడమే కాకుండా గెలుపు నాదే నమ్మకంతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.అదిగాక ఆయన సన్నిహితులు పోటీ అనివార్య అయ్యేటట్లు ఉంది, కనుక మనం ఆలోచిస్తేబాగుంటుందని అభిప్రాయంవ్యక్తం చేయడంతో,అలా అయితే జనరల్ సెక్రటరీ పదవి కేటాయిస్తే పోటీ నుంచి తప్పుకుంటాను అన్న సమాచారంమార్కెట్లో ఏ నోట విన్నా ఇదే మాట.ఈరోజు ఆదివారం రెండు గంటలలోపు ఉపసంహరించుకుంటే , తలసాని శంకర్ యాదవ్ యూనానిమ్మాస్ గా సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు గా తలసాని శంకర్ యాదవ్ ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమదేవంధర్ రెడ్డి ప్రకటిస్తారు.ఒకవేళ బద్రప్ప మధ్యాహ్నం రెండు గంటల లోపు విత్ డ్రా చేసుకొక పోతే సెప్టెంబర్ నాలుగో తేదీన అసోసియేషన్ ఎన్నికలుయధావిధిగా జరుగుతాయి.ఏదేమైనా ఆదివారం ఎన్నికల పరిషాన్ లేదా సంబరాల కోలాహలంగా బోయిన్పల్లి మార్కెట్ యార్డు వేదిక మారబోతుందా .కానీ కొంతమంది మాత్రంబోయిన్పల్లి మార్కెట్లో ఈ టెన్షన్ భరిం చలేక వ్యాపారాన్ని పక్కకు పెట్టిఈ అంశంపై





చర్చించుకుంటున్నారు . మరికొందరు అయితేశ్రావణం లేకపోతే ముక్కసుక్కతో టెన్షన్ ఫ్రీ అయ్యేవాళ్లమనిఫీలౌతు బాధతో వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# జగిత్యాల జిల్లాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**శాంతి భద్రతల పరిరక్షణ కొరకే**

**కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే**

**పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**సరైన పత్రాలు లేని 123 వాహనాలు**

**స్వాధీనం, 20 లీటర్ల గుడుంబా సీజ్**

**మాదకద్రవ్యాలను, పేలుడు పదార్థాలను**

**కనిపెట్టే డాగ్స్ స్క్వాడ్ చే తనిఖీలు**





జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల్ జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు డిఎస్పిలు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి ఆద్వర్యంలో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకవాడ కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలగుట్ట లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీలు స్థానిక ప్రజలతో మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలల చే విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 40వాహనాలు సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సరైన పత్రాలు లేని 83 వాహనాలు, 20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబను స్వాధీనం చేసుకోవడం జరిగింది.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు.ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, కోరుట్ల సీ.ఐ ప్రవీణ్ కుమార్ ఎస్.ఐ లు ఖాన్, ఎస్.ఐ లు, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## ముదిరాజులారా తరలి రావాలి

## భావితరాల భవిష్యత్తు కోసం



ధర్పల్లి (ప్రశ్నా న్యూస్)ముదిరాజ్ సోదరి,సోదరులందరు ఏకమై ముదిరాజ్ అభ్యర్థులలో ఒక్కరిని ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలపెడదాం ధర్పల్లి ముదిరాజ్ మండల అధ్యక్షులు మచ్చ రఘురాం.ధర్పల్లి మండలం ముదిరాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పై నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. విషయం ఏమనగా ఎస్సీలకు దళిత బంధు, గిరిజనులకు గిరిజన బందు, బీసీ కులాల్లో ఉన్న ప్రతి ఒక్క కులానికి బీసీ బందు ఇవ్వడమైనది కానీ ముదిరాజ్ కులానికి ఎటువంటి సంక్షేమ పథకం లేదు చివరకు నిన్న రెండు మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్యే క్యాండిడేట్ లిస్టులో ఒక్కరికి కూడా ముదిరాజ్ కు సీట్ కేటాయించకపోవడం ముదిరాజ్ కులస్తులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి కనబడటం లేదని ఈసారి బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పవలసిందిగా ఇకనైనా ముదిరాజ్ సోదరులంతా సంఘటితమై ముదిరాజ్ అభ్యర్థులను ఇండిపెండెంట్గా నిలబెట్టుకొని గెలిపించుకుందాం అని ధర్పల్లి మండల ముదిరాజ్ అధ్యక్షులు మచ్చరఘురాం పిలుపు నిచ్చారు.ఈయొక్క కార్యక్రమంలో ముదిరాజ్ నాయుడు సుభాష్ మండల ఉపాధ్యక్షులు,కుంట రవి మండల ఉపాధ్యక్షులు, నారవోయినా శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షులు,కర్రోల్ల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు, కర్రోల్ల శ్రీకాంత్ మండల యూత్ సభ్యులు, చేగంటి భూమయ్య ప్రధాన సలహాదారులు, సుంచ రమేష్ యూత్ సభ్యులు, గంగ నరసయ్య సంయుక్త కార్యదర్శి, ఈధుల్లా రమేష్ సలహాదరులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రసాదం కౌంటర్‌ను

## ప్రారంభించిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్



సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)సంజీవరెడ్డి నగర్ వినాయక్ నగర్ కాలనీ లోని హనుమాన్ దేవాలయంలోఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ బి కృష్ణ చేతుల మీదుగా హనుమాన్ ఆలయంలో ప్రసాదం కౌంటర్‌ను తెరిపించడం జరిగినది.ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ బి కృష్ణ మాట్లాడుతూప్రసాదం కౌంటర్‌ను నిర్వహించేటప్పుడు ఎల్లప్పుడూ ఆలయ సంప్రదాయాలు మరియు మార్గదర్శకాలను గౌరవించాలని మరియు కట్టుబడి ఉండాలని గుర్తుంచుకోవాలని చెప్పి అక్కడ పనిచేసి సిబ్బందికి ఆదేశించారు.ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ బి కృష్ణ చేతుల మీదుగా ప్రసాదం ప్యాకెట్లు భక్తులకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈవో నరేందర్ రెడ్డి ఇంకా భక్తులు పాల్గొన్నారు.

## హరితహారం లో పాల్గొన్న జిల్లా పోలీసులు

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత జిల్లా**

**ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**తెలంగాణకు హరితహారం లో భాగంగా**

**పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మొక్కలు నాటిన ఎస్పీ**

**హెూమ్ గార్డు నుండి పై స్థాయి అధికారి వరకు**


**హరితహారం లో బాగస్వాములైన జిల్లా పోలిసులు**



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఇందుకోసం అందరూ మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఉన్న కాళీ ప్రదేశం లో అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రమంలో డీజీపీ ఆదేశాల మేరకు విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్యరాహిత సమాజాన్ని అందిస్తామని, వివిధ ఫ్యాక్టరీల ద్వారా, మనుషుల ద్వారా వెలువడే కార్బన్డయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయి క కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ కోసం, పోలీస్ స్టేషన్ కి వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం కోసం జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు , డీఎస్పీలు వెంకటస్వామి, రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఆర్ ఐ వేణు, రామక్రిష్ణ, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# మనసున్న మారాజు సరిలేరు మీకెవ్వరూ

- ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా
- కష్టాలు తెలుసుకొని మరీ స్పందించే గుణం
- ఎక్కడున్నా.. సమస్య ఏదైనా వెంటనే పరిష్కారం
- ఆర్డీఓ విధి నిర్వహణలో విధేయత
- పాలనలో స్వచ్ఛత..సమన్వయంతో ముందుకు
- సేవా దృక్పథం తో ముందుకు
- ఉన్నతాధికారులు నుంచి ప్రశంసలు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ఇచ్చిన మాట మీద నిలబడే నిజమైన అధికారి ఆయన.గూడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చూసి నివ్వెరపోయింది. అందుకే ఇపుడాయన హీరో. గూడూరు నియోజకవర్గం లో లక్షలాది మంది మంది ప్రజలు అభిమానిస్తున్న నిజమైన అధికారి ఆయన. ఈరోజు ఆయన ఒక శక్తి. ఇపుడు ఆయన పేరు తలవనిదే ఆయన సేవలను అభినందించిన వారు లేరు .ఆర్డీవో కిరణ్ కుమార్ చెదిరిపోని గుండె బలం. ప్రజలకు సేవ చేసే నిలువెత్తు రూపం.ఆయన జీవితం ఎందరో అధికారులకు పాఠ్యపుస్తకం.మాట తప్పని తీరు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది.ఆయన నైజం.అధికారి మనసు మంచిదైతే ప్రజల జీవితాలకు భరోసా దొరుకుతుంది. ప్రజలకు సేవ చేయడంలోఆయన పాలనే నిదర్శనం.ఎందరికో అసాధ్యమైన అనేక అభ్యుదయ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేశారు. అధికార అంటే ఇలానే ఉండాలి తనకంటూ సుస్థిరస్థానం ఏర్పరచుకున్నారు. గూడూరు నియోజకవర్గ ప్రజలకు ఓ అధికారి కాదు. ప్రజా సేవకుడు కూడా. ఇది కదా నియోజకవర్గం వైపు చూసే విధంగా ఆర్డీవో పాలనలో తనకు సాటిలేరని నిరూపించిన అపర చాణక్యుడు. ఒకటిన్నర సంవత్సర పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారు, పేద ప్రజలకు అండగా నిలిచారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు, వారికి ఆర్థిక సాయం అందించారు. ఇలా చెప్పుకుంటూ ఎన్నో. గూడూరు నియోజకవర్గం లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు ఆర్డీవో కిరణ్ కుమార్.అన్నివర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.సంక్షేమ రథాన్ని కదిలించి ప్రతిపేదవాడి గడపలో వెలుగులు నింపారు. ప్రతి పేదవాళ్ల అభివృద్ధి చెందాలని తన చిరకాల స్వప్నం సాధనకు అనుక్షణం పరిశ్రమిస్తున్నారు. మనుధర్మం సృష్టించిన సామాజిక వైరుధ్యాలను, ఆ కారణంగా ఏర్పడిన కుల వ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనాలను అనుభవిస్తూ ఛీత్కారాలను, అవహేళనలను ఎదుర్కొంటూ ఉన్న సామాజిక సమూహంలో జన్మించి చిత్తూరు జిల్లా ప్రస్తుతం.అన్నమయ్య జిల్లా పీలేరు మండలం వేపులా బైలు గ్రామంలో ఆర్డీవో మీసాల కిరణ్ కుమార్ ఓ నిరుపేద కుటుంబంలో జన్మించారు. గూడూరు నియోజకవర్గానికి అభ్యున్నతే కాక గూడూరు నియోజకవర్గానికి అహర్నిశలు శ్రమిస్తూ, అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేదలకు సాయం చేస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. నిరుపేదలకు, అవసరాల్లో ఉన్నవారికి సహాయం చెయ్యాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటలు తన జీవితం ఆసాంతం ప్రభావం చూపాయని చెప్పు కున్నారు. అధికారి అయిన తరువాత ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, ఎస్సీ ఎస్టీలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలను, నిరుపేదలకు సాయం అందించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారా ఆయన. నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి, ప్రభుత్వాన్ని వారి వద్దకు చేర్చాలనే సంకల్పంతో ఆయన నిరుపేదల పక్షాన నిలిచారు.అణగారిన వర్గాల్లో వ్యక్తులకు ఎదురయ్యే ఛీత్కారాలు, అవమానాలు నుంచి ఒక వ్యక్తి ఉన్నత స్థాయికి ఎలా చేరుకోవచ్చు అనేది ఆయన కే చందును. నిరుపేద బిడ్డగా జన్మించి, కులం సంకెళ్ళను తెంచుకొని, ఆత్మవిశ్వాసంతో ఒక నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయికి ఎదిగి చూపించిన విధానాన్ని, పేదరికం అసమానత, సామాజిక అణచివేతలను అధిగమించిన తీరును కళ్ళకు కట్టినట్టు నిరూపించారు ఆయన కథ. అంటరానితనం, అణచివేత, ఆధిపత్య అధికారాలను ధిక్కరించి ఆత్మగౌరవంతో ఎదిగి భావితరాలకు స్ఫూర్తి చిహ్నంగా నిలిచిన ఒక అధికారి ఆదర్శనీయమైన జీవిత కథ ఇది చరిత్రలో నిలుస్తుంది.ఏపరిస్థితుల్లో ఉన్న నీ కర్తవ్యాన్ని సంతృప్తిగా పూర్తి చేయగలిగిన రోజే చేస్తున్న వృత్తికి న్యాయం చేసిన వారవుతారు.గూడూరు ఆర్డీవో మీసాల కిరణ్ కుమార్. గూడూరు ఆర్డీవో గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గూడూరు డివిజన్ పరిధిలో కోట ,వాకాడు , చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు మండలాలు, దక్కిలి వెంకటగిరి, బాలాయపల్లి,మండలాల్లో భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ జగనన్న భూ సర్వే,భూ రక్ష పథకాన్ని వేగవంతం చేసి తాసిల్దార్లు, రెవిన్యూ సర్వే సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పరిపాలనను గాడిలో పెట్టి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఏడాదిన్నర క్రితం ఆర్డీవోగా విధుల్లో చేరినప్పటి నుంచి విధి నిర్వహణలో అలుపు లేకుండా క్షణం తీరిక లేకుండా అలుపెరగని అధికారిగా పెండింగ్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపుతూ ముందుకెళుతున్నారు. గిరిజన దళిత వాడలను సందర్శిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గం చూపుతున్నారు. నిధులు సమీకరిస్తూ ఆ నిధులతో కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పిస్తూ సొంత డబ్బులతో పేద విద్యార్థులకు పుస్తకాలు, వస్తువుల సామాగ్రి తిండి గింజలు, అందిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాత ల ఆపన్న హస్తం అందిస్తున్నారు. విధి నిర్వహణలో చురుకుగా పనిచేస్తూ ఉన్నతాధికారులు నుంచి ప్రశంసలు అందుకుంటూ ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. స్మశాన స్థలాలకు సొంత డబ్బులతో గోడలు నిర్మించి నీటి వసతి కల్పించి త్రాగునీటి బోర్డులు ఏర్పాటు చేస్తూ ఆ స్మశాన వాటికలను పరిశుభ్రం చేసి పచ్చదనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ సమస్యలను తెలుసుకొని సిబ్బందితో మాట్లాడి వారికి అవసరమైన మెటీరియలను సప్లై చేస్తున్నారు. తనిఖీల్లో ఏ అధికారైన అలసత్వం ప్రదర్శిస్తే వారిపై చర్యలు తీసుకుంటూనే పనితీరు మెరుగుపరచుకోవాలని సూచనలు సలహాలు చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. శాఖ ఏదైనా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలోనే గూడూరు ఆర్డిఓ పనితీరుతో జిల్లా కలెక్టర్, మంత్రులు ఎమ్మెల్యేలు నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

## చేవెళ్ల ప్రజా గర్జన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్



చేవెళ్ల( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రజా గర్జన సభ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో అట్టహాసంగా జరుగుతోంది. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు.ప్రజా యుద్ధ నౌక, దివంగత గద్దర్ చిత్ర పటానికి ఆయన నివాళు లర్పించారు. ఈ సభ వేదికగా దళిత డిక్లరేషన్ ప్రకటించారు.రూ. 12 లక్షలతో దళిత బంధు ఇవ్వనున్నారు. కేసీఆర్ సర్కార్ తీసుకున్న అసైన్డ్ భూములను వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు అసైన్డ్ భూములకు యాజమన్య హక్కులు కల్పిస్తామన్నారు.పదో తరగతి పాసైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.10 వేలు, ఇంటర్ పాసైన విద్యార్థులకు రూ.15 ఇవ్వాలని నిర్ణయించారు.డిగ్రీ పాసైన దళిత, గిరిజన విద్యార్థులకు రూ. 25 వేలు, పీజీ పాసైన ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు రూ. లక్ష ఇస్తామని డిక్లరేషన్‌లో ప్రకటించారు.

## భారీ మెజార్టీ కోసం బండారు లక్ష్మారెడ్డి భారీ ఆశలు

**గెలుపు సునాయాసం అంటున్న ఉప్పల్ ప్రజానీకం**

**సీఎం కెసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలే తన గెలుపుకు సోపానం అంటున్న బి ఎల్ ఆర్**

**ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఒక విజన్ ఏర్పాటు దిశగా అడుగులు**

**బి ఎల్ ఆర్ గెలుపు కోసం పనిచేయడానికి ముందుకు వస్తాం అంటున్న యువతరం**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) బి ఆర్ ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో చోటు సంపాదించుకున్న ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు సునాయాసం అంటూ నియోజకవర్గం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆపద వచ్చిన అన్నా అని పిలిస్తే నేనున్నాను అంటూ స్పందించే మానవతా హృదయం గల నాయకుడు మాకు రావడం సంతోషదాయకమని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీష్ రావు ఆదేశాలను తూచా తప్పకుండా పార్టీ కార్యక్రమాలను ఉప్పల్ నియోజకవర్గంలో విస్తృతపరిచిన బండారి లక్ష్మారెడ్డి కృషి పార్టీ క్రమశిక్షణ విధేయతకు కార్య రూపమని అంటున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరితో అనుబంధం ఏర్పరచడమే కాకుండా వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్న నేతగా గుర్తింపు పొందిన నాయకుడని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన ప్రజా నాయకుడు బండారి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యం అంటూ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తూ పబ్లిసిటీ రాజకీయాలను పక్కనపెట్టి సీసలైన ప్రజా సంక్షేమం కోరే విధంగా ప్రస్తుత ఎమ్మెల్యేతో కలిసి వారి ఆశీస్సులు తీసుకొని ఎన్నికల క్షేత్రంలో గెలిచి కెసిఆర్ నాయకత్వంన బంగారు తెలంగాణ పునరనిర్మాణంలో ఎమ్మెల్యేగా తనతో పాటు నియోజకవర్గ ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి అభివృద్ధి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఇప్పటికే లక్ష్మారెడ్డి అనేక సందర్భాల్లో చెప్పుకొస్తున్నారు. వారి ఆశయాలు ఆలోచనలు ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సోపానాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గ మొత్తం లక్ష్మారెడ్డి కోసం పని చేయడానికి ముందుకు వస్తున్నారు. నియోజకవర్గం లోని యువకులు, మహిళలు, విద్యావంతులు, ఆటో యూనియన్ నాయకులు, కుల సంఘాల నాయకులు, కాలనీల అధ్యక్షులు, బండారి లక్ష్మారెడ్డి విజయం కోసం కృషి చేస్తామని మా లక్ష్యం బండారి లక్ష్మారెడ్డి విజయమని భారీ మెజార్టీతో ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ను తిరిగి ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అన్నమయ్యపుర స్వామికి నృత్యాంజలి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అందించిన కూచిపూడి కదంబం





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)అన్నమాచార్య భావనా వాహిని అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు సారధ్యంలో ప్రతి శనివారం జరిగే అన్నమ స్వరార్చన, నృత్యార్చన కార్యక్రమంలో తొలుత శోభా రాజు విద్యార్థులు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్, శ్రీ లక్ష్మి అష్టోత్తర శతనామ స్తోత్రమ్, శ్రీ అన్నమాచార్య అష్టోత్తర శత నామావళి, గురు స్తుతితో ప్రారంభించిగా అనంతరం "నృత్యంజలి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ" గురువు టి. వి. శిరీష, వారి శిష్య బృందం కుమారి. నివేదిత తోలేటి, కుమారి. మైలవరపు శిరీష, ఆడిదం హాసిని, బండారు రెహతిక, బేబీ బి ఐక్య భరద్వాజ్, రాధిక బలేమర్థి, సంయుక్తంగా కూచిపూడి నృత్యాలతో అలరించారు. స్వామివారిపై ప్రీతితో అమెరికా వాస్తవ్యులు కుమారి ఆనంద వల్లీ నల్లపాటి "జతి స్వరం" అనే కూచిపూడి నృత్య ప్రదర్శనతో అందరినీ మెప్పించింది. తదనంతరం సయంతని సేన్, కృతి జోషి చేసిన ఒడిస్సీ నృత్యాలతో,మరియు కళాకారులు సంయుక్తంగా సంగీత కదంబంతో విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో "వినాయక కౌతం, అదివో అల్లదిహో, నారాయణతే నమో నమో, భావములోన బాహ్యము నందును, అయిగిరి నందిని, అలరులు కురియగ, వేడుకుందామా, మహారాజ రాజశ్రీ శ్రీనివాస రాజు" అనే అన్నమాచార్య కీర్తనలకు నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం ప్రదర్శితులకు సంస్థ ౖపికనిచ్చి బహుకరించారు. చివరిగా అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి ఇచ్చారు. పసందైన ప్రసాద వితరణ తో కార్యక్రమం నిర్వహించారు.

## యంబీబీఎస్ పట్టా పొందిన బి.ప్రణీత



కోయిలకొండ (ప్రశ్న న్యూస్) మారుమూల ప్రాంతాల్లోని కూడా ఆణిముత్యాలాంటి విద్యార్థులు ఉంటారని డాక్టర్ బి ప్రణీత నిరూపించారు కోయిలకొండ మండలం సూరారం గ్రామంలో జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి.రామోహన్ పద్రశ్రీ దంపతుల కుమార్తె బి. ప్రణీత యంబీబీఎస్ లోపట్టా పోందడంతో పలువు ప్రశంసిచారు. ఇక రాంమోహన్ మరోకూతురు కూడా యంబీబీఎస్ చదువుచున్నట్లు తెలిపారు. ఇద్దరు కుమార్తెలను ఉన్నత చదువులు చదివిస్తున్న బి రాంమోహన్ పద్రశ్రీ దంపతులను పలువురు ప్రశంసిస్తు ఈ ఇద్దరు పిల్లలు మరిన్ని ఉన్నత చదువులను పొంది ప్రజలకు సేవలందించాలని పలువురు కోరుచున్నారు. ఈ సందర్భంగా బి.రాంమోహన్ పనిచేసే పఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్స్, మిఠాయిలు పంచారు.

## మదర్ తెరిసా సేవలు మరువలేనివి

**- మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్**



**కర్నూలు** నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మదర్ తెరిసా 113వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఈరోజు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి టీజీ వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేజేఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత దేశంలో ఎటువంటి సౌకర్యాలు లేని సమయంలో ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు మదర్ తెరిసా ఎంతగానో కృషి చేసిందని అన్నారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు . ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మదర్ తెరిసా చేసినటువంటి సేవలు ప్రజల్లోకి వెళ్లి, ప్రతి ఒక్కరూ ఏదో ఒక సేవ చేయాలి అన్న భావన నెలకొల్పుతోందని టీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేజే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం

**- మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు**



**తాడేపల్లిగూడెం** పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమని మాజీ మంత్రి,వైసిపి జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు అన్నారు. పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ట్రస్ట్ చైర్మన్ కొలను వాడ పెద్ద కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. రాజానగరం జిఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ గోగినేని తరుణ్ ప్రత్యేక అతిధులుగాపాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రంగరాజు మాట్లాడుతూ అల్లంపురం వంటి గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం, ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉచిత వైద్యం అందించడం కోసం ఒక భవనాన్ని నిర్మించడం, ప్రముఖ వైద్యులను రప్పించి వైద్య సేవలు అందించడం పెద కృష్ణంరాజు సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.ఈ ఉచిత ఆసుపత్రిని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన వైద్యులు, విజయవాడ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ తీగల రమేష్, హైదరాబాదు అపోలో హాస్పిటల్ డాక్టర్ వి రాజశేఖర్ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు. సభాధ్యక్షులు,శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే సేవా దృక్పథం తో ఈ ఆసుపత్రి నిర్మించామని తెలిపారు. నిడదవోలు రాజేశ్వరి నేత్ర వైద్యశాల వారి సహకారంతో నేత్ర వైద్యం,భీమవరం విష్ణు దంత వైద్యశాల వారి సహకారంతో దంతవైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అన్ని రకాల రోగాలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య సేవలు నిర్వహించడానికి సహకరించిన వైద్యులు,ప్రముఖులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.సుమారు 2000 మందికి ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

## మరోసారి వివాదంలోకి టీటీడీ,

**- బోర్డు మెంబర్లుగా ఇద్దరు వివాదాస్పద వ్యక్తులు**

**తిరుపతి :** తాజాగా టీటీడీ చైర్మన్‌గా భూమన కరణాకర రెడ్డి నియామకం సైతం వివాదాస్పదం అయింది. భూమన హిందువు కాదంటూ పలు ఆరోపణలు సైతం వచ్చాయి. భక్తులపై చిరుతల దాడులు, నడక మార్గంలో వన్య ప్రాణుల సంచారం, భక్తుల భద్రతకు టీటీడీ చర్యలు తీసుకోలేదంటూ విమర్శలు వెల్లువెత్తాయి. కాలినడకన శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు కర్రలు ఇస్తామని టీటీడీ చెప్పడంపై సైతం సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తాయి. టీటీడీ పాలక మండలి సభ్యులను ఏపీ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఇందులో 24 మందికి బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్ర నుంచి ముగ్గురిని తీసుకున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశం దక్కింది. ఈ సభ్యులంతా దేవాలయం యొక్క ఆధ్యాత్మిక పవిత్రత, ఆర్థిక పారదర్శకత.. సమర్థవంతమైన పనితీరును నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. కొద్దిరోజుల క్రితమే టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే.ఎమ్మెల్యే కోటాలో పోన్నాడ సతీష్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామికి అవకాశం దక్కింది. తెలంగాణ నుంచి శరత్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ రంజీత్ కుమార్ సతీమణి సీతారెడ్డికి చోటు దక్కింది. కడప నుంచి మాసీమ బాబు, యానదయ్య, కర్నూలు నుంచి సీతారామిరెడ్డి, గోదావరి జిల్లా నుంచి సుబ్బారాజు, సిద్దారాఘురావు కుమారుడు సుధీర్, అనంతపురం నుంచి అశ్వథామ నాయక్ పేర్లు ఖరారు అయ్యాయి. ఇక మహారాష్ట్ర నుంచి అమోల్ కాలే, సౌరభ్ బోరా, మిలింద్ నర్వేకర్, తమిళనాడు నుంచి డాక్టర్ శంకర్,కృష్ణమూర్తి, కర్నాటక నుంచి దేశ్ పాండే కు అవకాశం కల్పించారు.

# చేవెళ్ల సభలో కాంగ్రెస్ డిక్లరేషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గడువు దగ్గరపడుతోంది. అక్టోబర్/నవంబర్‌లల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావొచ్చు. ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి అన్ని పార్టీలు కసరత్తు సాగిస్తోన్నాయి. అధికార భారత్ రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ సర్వశక్తులను ఒడ్డుతున్నాయి. తెలంగాణతో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని నిలుపుకోవడంతో పాటు మిగిలిన చోట్ల కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ కసరత్తు పూర్తి చేస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ.. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసింది. ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే ఇందులో పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా పలువురు నాయకులు ఇందులో పాల్గొన్నారు. ఈ సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్. దీనికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. రాష్ట్రంలో నివసిస్తోన్న ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఉద్దేశించిన 12 హామీలతో కూడిన డిక్లరేషన్ ఇది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని అమలు చేస్తామని ఖర్గే ప్రకటించారు.

**- 12 సూత్రాల అమలు**

1. ఎస్సీ రిజర్వేషన్లు పెంపు, జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంపు. ఎస్సీ రిజర్వేషన్లల్లో ఏ,బీ,సీ,డీ వర్గీకరణకు చర్యలు.
2. అంబేద్కర్ అభయ హస్తం, ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత. వచ్చే అయిదేళ్లల్లో ప్రతి బడ్జెట్‌లోనూ దీనికి సరిపడేలా నిధులు కేటాయింపు. పూర్తిస్థాయిలో పథకం అమలు.
3. ప్రత్యేక రిజర్వేషన్లుఫ ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీ–18, ఎస్టీ–12 శాతం రిజర్వేషన్లు. ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్ల కల్పన.
4. ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం కింద ఇళ్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికీ ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం.
5. అసైన్డ్ భూముల పునరుద్ధరణ, సమాన హక్కులు కింద బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి వారికే కేటాయింపు. ప్రజా ప్రయోజనార్థం భూసేకరణ చట్టం 2013 కింద సమాన పరిహారం.
6. అటవీ హక్కుల చట్టం అమలు, అర్హులైన లబ్ధిదారులందరికీ పోడు భూముల పట్టాల పంపిణీ.
7. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా ఏటా ఒక్కో తండా, గూడెం గ్రామ పంచాయతీలకు 25 లక్షల రూపాయలు మంజూరు.
8. ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు, మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉప కులాలకు కొత్తగా మూడు ఎస్సీ కార్పొరేషన్లు ఏర్పాటు. వాటికి ప్రతి సంవత్సరం 750 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు.
9. ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు, తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్ల ఏర్పాటు. ప్రతి సంవత్సరం 500 కోట్ల రూపాయలు కేటాయింపు.
10. కొత్త ఐటీడీఏలు, మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్ నగర్‌లల్లో కొత్త ఐటీడీఏల ఏర్పాటు. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీల నిర్మాణం.
11. విద్యాజ్యోతుల పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులైతే 10,000, ఇంటర్ పాసైతే 15,000, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25,000, పీజీ పూర్తి చేస్తే లక్ష రూపాయలు అందజేత. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు అయిదు లక్షల రూపాయలు.
12. రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు హాస్టల్ వసతి కల్పన. విదేశాల్లోని యూనివర్శిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత.

# కాంగ్రెస్ సీనియర్ల కథ ముగిసినట్టేనా.?

చేసేందుకు సుముఖంగా లేరు. గతంలో జహీరాబాద్, గజ్వేల్ నుంచి గెలిచిన ఆమె వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 2014లో జహీరాబాద్ నుంచి గెలిచిన ఆమె 2018లో ఇదే నియోజకవర్గం నుంచి ఓడిపోయారు. ఆ తర్వాత ఆమె క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ లోని కంటోన్మెంట్ నుంచి ఆమె పోటీ చేస్తారని వార్తలు వచ్చినా ఆమె అసలు పోటీలోనే లేరు.

### హన్మంతన్న కూడా

కాంగ్రెస్‌లో నాటి ఇందిరాగాంధీ కాలం నుంచి నేటి రాహుల్ గాంధీ వరకూ ఆ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్న వి.హనుమంతరావు కూడా ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేశారు. ఆది నుంచి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని విమర్శిస్తున్న ఆయన గతంలో అంబార్‌పేట్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. హైదరాబాద్ వాసులు హన్మంతన్న అని ముద్దుగా పిలుచుకునే ఆయన రాజకీయ జీవితానికి దాదాపు ఎండ్ కార్డ్ పడ్డట్టే.

### ఫైర్ బ్రాండ్ జాడేది.?

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపుపొందిన 'ఫైర్ బ్రాండ్' రేణుకా చౌదరి కూడా రాబోయే ఎన్నికలలో పోటీ చేసేందుకు విముఖంగానే ఉన్నారు. ఆమె కూడా ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకోలేదు. 1984లో తెలుగుదేశం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1998లో కాంగ్రెస్‌లో చేరిన ఆమె ఇటీవల ఖమ్మం మన్యం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. దీంతో ఆమె అసెంబ్లీకి పోటీ చేస్తారన్న ఊహాగానాలూ వినిపించాయి. కానీ ఆమె కూడా అసెంబ్లీకి దూరంగానే ఉన్నారు.

# చంద్రుడిపై శివశక్తి

వివరించారు.ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలు, చంద్రయాన్ 3 విజయాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. జాబిల్లిపై చంద్రయాన్ – 3 ప్రయోగంలోని విక్రమ్ ల్యాండర్ దిగిన చోటుకు "శివశక్తి" అనే పేరును పెట్టుకుందామని సూచించారు. అదే సమయంలో 2019 లో చంద్రయాన్ 2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రాంతానికి గుర్తింపునిస్తూ దానికి 'తిరంగా పాయింట్' అని పేరు పెట్టుకుందామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తల్లో జోష్ నింపిన ప్రధాని మోదీ చంద్రయాన్ 2 వైఫల్యంతో మనం వెనకడుగు వేయలేదని మరింత పట్టుదలతో పనిచేసి మరో 4 ఏళ్లలోనే చంద్రయాన్ 3 ప్రయోగంతో అగ్ర దేశాలకు కూడా సాధ్యం కాని విజయాన్ని సాధించామని తెలిపారు.అయితే ఇప్పటివరకు భారత్‌లోని ప్రతీ ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురుతోందని ఇక నుంచి చంద్రుడిపైన కూడా మన త్రివర్ణ పతాకం ఎగురుతుందని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ ప్రపంచ దేశాలకు భారత్ మార్గ నిర్దేశనంగా మారుతోందని వెల్లడించారు. చంద్రయాన్ – 3 కృషిలో మహిళా శాస్త్రవేత్తలు ఉండటం గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు. ఈ విజయంతో భారత్‌లో ఉన్న నారీ శక్తి గురించి మరోసారి ప్రపంచానికి చాటామని స్పష్టం చేశారు. చంద్రయాన్ 3 ప్రయోగంతో ఇస్రో సాధించిన విజయం ఎన్నో దేశాలకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు.చంద్రయాన్ 3 ప్రయోగంలో 'మేకిన్ ఇండియా' ప్రముఖ పాత్ర పోషించిందని ప్రధాని తెలిపారు. అదే ఇప్పుడు మనల్ని చంద్రుడి వద్దకు తీసుకెళ్లేలా చేసిందని కొనియాడారు. మంగళ్‌యాన్, చంద్రయాన్ ప్రయోగాలతో వచ్చిన విజయాల స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగిద్దామని ఇస్రో శాస్త్రవేత్తలకు సూచించారు. ఇప్పటివరకు సాధించిన విజయాల స్ఫూర్తితో గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుదామని వారికి ఉత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా జాబిల్లిపై మన చంద్రయాన్ 3 అడుగు పెట్టిన ఆగస్టు 23 వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుందామని తెలిపారు. ప్రస్తుతం సాధించిన అంతరిక్ష విజ్ఞానంతో ఎన్నో ఫలితాలు అందుకోవాలని అవి ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ఉపయోగపడాలని హితవు పలికారు. తుపాలను అంచనా వేయడంలో మరింత నైపుణ్యం సాధించాలని వాతావరణ మార్పులను మరింత కచ్చితంగా తెలుసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# తప్పతాగి సీఐ వీరంగం

నడపడమే కాకుండా కూరగాయల వాహనాన్ని ఢీ కొట్టారు. రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న కూరగాయల వ్యాన్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎదురుగా వస్తున్న వాహనంలోని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.

విషయం గుర్తించిన స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నాడు. అయితే సీఐ శ్రీనివాస్ ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఐగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సీఐ వేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సీఐ శ్రీనివాస్ ప్రస్తుతం డీఎస్పీ ప్రమోషన్ లో ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గురైన కారు వ్యాన్ లను బొల్లారం పీఎస్ కు తరలించారు.

# వైసీపీ నేతల వంద రోజుల బస్ యాత్ర

తెలుస్తోంది.

### ఎన్నికల కోడ్ వచ్చే వరకూ ప్రచార బరిలోనే

ఎన్నికల కోడ్ వచ్చేంత వరకూ వివిధ కార్యక్రమాలతో నేతలు ప్రజల మధ్యే నిత్యం గడిపేలా సీఎం జగన్ కార్యక్రమాలనులా రూపొందిస్తున్నారు. ఇది%అఅ%లావుండగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేలు ఎన్నికల సమయం వచ్చే వరకూ చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం కూడా పార్టీ సీనియర్ నేతల్లో వ్యక్తమవుతోంది. చేస్తున్న మంచిని చెప్పే క్రమంలో పదే పదే ప్రజల మధ్య ఉంటే ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టే అవకాశం ఉంటుందని అంటున్నారు. పార్టీలోని బూత్ లెవల్ నుండి రాష్ట్ర స్థాయి వరకూ వివిధ కార్యక్రమాల్లో నిత్యం బిజీబిజీగా ఉండేలా అనేక కార్యక్రమాలను రూపొందించాలని అధిష్టానం యోచిస్తోంది.

# ఇప్పుడే ముఖ్యమంత్రి కావాలి అనుకునేవాడు మూర్ఖుడు

రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భీమేశ్వర గార్డెన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు కాని హామీలను ఇస్తూ వాటి బిల్లులను ఆమోదింప చేసుకునేందుకు గవర్నర్ తమిళసైకి భయపడుతున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### కేసీఆర్, ఓవైసీ అన్నదమ్ములని విమర్శ

ఎంఐఎం నాయకుడు ఓవైసీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదమ్ముల లాంటి వారిని రాజకీయం కోసం కేసీఆర్ రాజకీయ వ్యభిచారిగా మారాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ ఇందులో సగం మందికి కూడా ఎన్నికల నాటికి బీఫామ్ ఇవ్వరని ఆయన జోష్యం చెప్పారు. వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే పేర్లను ప్రకటించాడని చెప్పారు. 30% కమిషన్ అంటే కేసీఆర్ కుటుంబమని అవినీతి పరిపాలన కేసీఆర్‌కే సాధ్యమైందని విమర్శించారు.అధికార పార్టీ దగ్గర ఎంఐఎం డబ్బులు తీసుకోవడం అలవాటుగా మారిందని విమర్శించారు.

చంద్రయాన్ 3 సక్సెస్ కావడంతో దేశం మొత్తం సంబరాలు చేసుకుంటే కేసీఆర్ మాత్రం చంద్రమండలం కింద వ్యాపారం చేయాలని చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. దాదాపు 30 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసి వారికి డబ్బులు కూడా సమకూర్చి గెలిచాక బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవాలని కుట్ర రాజకీయాలు కూడా చేస్తున్నారని ఆరోపించారు.

### సర్వేల ఆధారంగా బీజేపీలో టిక్కెట్లు ఇవ్వరు

సర్వేల ఆధారంగా బీజేపీలో టికెట్ ఇచ్చే విధానం ఉండదని ఆయన స్పష్టం చేశారు. తాను ఎక్కడ నుండి పోటీ చేయాలనేది బీజేపీ అధిష్టానం నిర్ణయిస్తుందని బండి సంజయ్ చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ వైపు తెలంగాణ ప్రజలు చూస్తున్నారని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు తెలంగాణలో పర్యటిస్తుండగా ప్రజల్లో మంచి స్పందన ఉందని ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో కర్నాటక, తమిళనాడు, యూపీ, అసోంకి చెందిన ఎమ్మెల్యేలు సీకే రామస్వామి, బస్వరాజ్, ధర్మేశ్వర్ కోన్వర్, దిగంత కలిత, మునిరాజ్, శశాంక్ త్రివేది, హేమంత తగురియాతోపాటు పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ తదితరులున్నారు.

# అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ బ్లాక్ మెయిల్ పాలిటిక్స్

రాజకీయ కక్ష సాధిస్తూ ఎక్కడికక్కడ విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో వైసీపీ వంద శాతం చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోందన్నారు. జగన్‌ను భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, వైసీపీ పతనం అనే స్క్రిప్ట్‌ను దేవుడు తిరగరాశాడని అన్నారు. ప్రజల్లో మమేకమై వైసీపీ ఆగడాలు అరికడదామని నేతలకు పిలుపునిచ్చారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓటర్లు టీడీపీ వైపే ఉన్నారని అన్నారు. ఇండియాటుడే సీ ఓటర్ సర్వే ప్రకారం 2024 ఎన్నికల్లో టీడీపీకి 15 ఎంపీ స్థానాలు రావడం ఖాయమన్నారు. టీడీపీ హాయంలో సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. నాలుగున్నర ఏళ్లలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిపోయిందని, ఈ నాలుగున్నర ఏళ్లలో ప్రజలు ఏం నష్టపోయారో చెప్పాలన్నారు.వైసీపీ శ్రేణులే దాడులకు చేసి, తిరిగి టీడీపీ శ్రేణులపైనే కేసులు పెడుతున్నారని అన్నారు. అంగళ్లు, పుంగనూరుల్లో తనను అడ్డుకుని దాడి చేసేందుకు యత్నించారని, దాడులను అడ్డుకున్న టీడీపీ శ్రేణులపై కేసులు పెట్టారని అన్నారు. సెప్టెంబర్ 1 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. రాబోయే 45 రోజుల పాటు మూడు దశల్లో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. బూత్ ల వారీగా రోజుకు 10 ఇళ్ల చొప్పున నేతలు వెళ్లాల్సి ఉంటుందన్నారు. యూనిట్, క్లష్టర్ల వారీగా కార్యక్రమం పూర్తవుతందన్నారు. ప్రజా వేదిక కార్యక్రమం ద్వారా యూనిట్ వారీగా ముఖ్యమైన పంచాయతీల్లో పాదయాత్ర చేసి డోర్ టు డోర్ క్యాంపెయన్, బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు భరోసా కింద ఏం చేయబోతున్నామో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉందన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ కార్యక్రమాల తరహాలో కొత్త కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తాను కూడా 30 నియోజకర్గాల్లో పర్యటిస్తానని చెప్పారు. ఆరేడు నెలల్లో ఎన్నికలు వస్తాయని, రాష్ట్రంలో ఓటర్లలో 75 శాతం మంది అంటే మూడు కోట్ల మంది ఓటర్లను కలవాలన్నారు. ఎన్నికల నాటికి 100 శాతం కలవగలిగితే గెలుపు సులువు అవుతుందన్నారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా టీడీపీతో కలిసి నడవాలన్నారు. 'నిన్నిక భరించలేం.. బై బై జగన్' ఇదే అందరి నినాదం కావాలన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా ఎల్లుండి నుంచి ఆందోళనలు చేపట్టనున్నట్లు చెప్పారు. జగన్, పెద్దిరెడ్డి, జే–గ్యాంగ్ రూ.40వేల కోట్ల విలువైన ఇసుక దోచేశారని ఆరోపించారు. 98శాతం హామీలు అమలు చేశామంటూ వైసీపీ అబద్దాలు చెబుతోందన్నారు. టీటీడీ బోర్డు సభ్యులుగా నేరగాళ్లకు స్థానం కల్పిస్తారా అంటూ నిలదీశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్ర పరిస్థితి ఏంటో ప్రజలకు వివరించాలన్నారు. 'బాబు భరోసా భవిష్యత్తుకు గ్యారెంటీ' అనేదే తమ నినాదం అని చంద్రబాబు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

# ఫోటోలు, రీల్స్ బంద్

వేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో భద్రతా బలగాలు ఎవరైనా సోషల్ మీడియాలో ఫోటోలు గానీ వీడియోలు పెట్టకూడదని ఆదేశాలు జారీ చేసింది. భద్రతా బలగాల్లో పనిచేస్తున్న వ్యక్తులను హనీట్రాప్‌లోకి దించి దేశానికి సంబంధించిన సున్నితమైన డేటాను కాజేస్తున్న ఘటనలు పెరుగుతుండటంతో కేంద్ర పోలీసు బలగాలకు కీలక హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆన్‌లైన్ ఫ్రెండ్‌షిప్, రిలేషన్‌షిప్‌ల జోలికి వెళ్లొద్దని, సోషల్ మీడియాల్లో రీల్స్ చేయొద్దని హెచ్చరించాయి. ఇలాంటి వాటి వల్ల హనీట్రాప్ కేసులు పెరుగుతున్నాయని దీనివల్ల కీలకమైన సమాచారాన్ని పొరుగు దేశాలకు చేరుతుందని గుర్తించాయి. దీంతో కేంద్ర నిఘా సంస్థలు పరిశోధన చేశాయి. ఇందులో కొందరు సిబ్బంది యూనిఫామ్‌లో ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నట్లు గుర్తించింది. అంతే కాకుండా కీలకమైన, రహస్య ప్రాంతాల్లో దిగిన ఫోటోలను కూడా షేర్ చేసినట్లు గుర్తు చేశాయి. దీనిపై కేంద్ర పారామిలిటరీ, పోలీసు బలగాలకు లేఖ రాశాయి. ఈ క్రమంలోనే అప్రమత్తమైన సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ.. తమ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేయొద్దని పరిచయం లేని వారితో ఆన్‌లైన్‌లో ఫ్రెండ్ షిప్ చేయొద్దని హెచ్చరికలు జారీ చేసింది.
ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించాయి. మరోవైపు.. ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా కూడా తమ బలగాలకు ఇలాంటి హెచ్చరికలే చేశారు. డ్యూటీలో ఉన్నపుడు సోషల్ మీడియాను వినియోగించొద్దని.. కీలక సమాచారాన్ని పోస్ట్ చేయొద్దని తెలిపారు. యూనిఫామ్‌లో రీల్స్, వీడియోలు వంటివి చేయొద్దని సూచించారు. భారీ సెక్యూరిటీ ఉండే ప్రాంతాలు, ప్రముఖులకు సంబంధించిన వీడియోలు తీయొద్దని ఆదేశాలు జారీ చేశారు. భద్రతా బలగాల్లో పనిచేసే వారిని గుర్తించి వారికి ఆన్‌లైన్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపించి మహిళలతో ఎర వేస్తారు. ఆ తర్వాత మెల్లగా వారితో స్నేహం చేసి దేశ రహస్యాలు, రహస్య ప్రాంతాలు, భద్రతకు సంబంధించి సమాచారాన్ని రాబడతారు. నగ్నంగా ఫోటోలు, వీడియోలు పంపడం వాటితో వారిని బెదిరించడం వంటివి చేస్తారు. ఇలాంటి ఘటనలతో కొంత మంది ప్రాణాలు తీసుకున్నావారు కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర భద్రతా బలగాలు ఈ ఆదేశాలు జారీ చేశాయి.

# వారం తరవాతే నిర్ణయం

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. జీవితంలో స్థిరపడటం అంటూ ఉండదు. చనిపోయిన తర్వాతే జీవితంలో స్థిరపడినట్లు. టిడిపి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా 8 ఏళ్లు పనిచేశా. ఆ తర్వాత బీఆర్ఎస్ లో ఉన్నా. ఏ పార్టీలో ఉన్నా వెన్నుపోటు పొడిచే అలవాటు నాకు లేదు. ప్రాణం పోయే వరకు మాటపైనే ఉంటా. మెదక్ ప్రజలు నాకు రాజకీయ ప్రాణభిక్ష పెట్టారు. నేనూ ఎప్పుడూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీను తిట్టలేదని స్పష్టం చేశారు. అంతా కలిస్తేనే తెలంగాణ సాకారమైంది. భారాసను ఏమీ అనలేదు పార్టీ కూడా నన్ను ఏమీ అనలేదు. మల్కాజిగిరిలో వారం రోజులపాటు అనుచరులందరినీ కలుస్తాను. కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

### బీఆర్ఎస్ పెద్ద నేత తనతో మాట్లాడారన్న మైనంపల్లి

తిరుమలలో తాను చేసిన వ్యాఖ్యల తర్వాత బీఆర్ఎస్ పెద్ద నేత తనతో మాట్లాడారని మైనంపల్లి ప్రకటించారు. మీడియాకు ఎక్కవద్దని సూచించారని వెల్లడించారు. ఆ పెద్ద నేత ఎవరు అన్నది ఆయన చెప్పలేదు కానీ కేసీఆర్ అయి ఉంటారని భావిస్తున్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తర్వాత ఆయనపై చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ సిద్ధమయింది. మైనంపల్లికి కాకపోతే ఎవరికి టిక్కెట్ ఇవ్వాలన్నదానిపైనా కసరత్తు చేశారు. అయితే హఠాత్తుగా ఆయన కూడా సైలెంట్ అయ్యారు. బీఆర్ఎస్ హైకమాండ్ కూడా చర్యల విషయంలో సైలెంట్ అయిపోయింది. ఈ కారణంగానే ఆయనపై చర్యలు తీసుకోవడం లేదన్న ప్రచారం జరుగుతోంది.

### తన కుమారుడికి పాతికేళ్లేనన్న మైనంపల్లి

తన కుమారుడే తనకు ముఖ్యమని గతంలో వ్యాఖ్యానించిన మైనంపల్లి తాజాగా కొద్దిగా స్వరం తగ్గించారు. అయితే నా కొడుకుకు 25 ఏళ్లు ఇంకా భవిష్యత్ ఉంది. భారత్‌లో పోటీతత్వం ఉంది నా కొడుకు నా కంటే ఎక్కువ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మెదక్‌లో నా కుమారుడు తిరిగి ప్రజాభిప్రాయం కోరతాడు అని ప్రకటించారు. అంటే కుమారుడి టిక్కెట్ పై వెనక్కి తగ్గినట్లేనని భావిస్తున్నారు. తాను మల్కాజిగిరిలో తన కుమారుడు మెదక్ లో పర్యటించిన తర్వాత వారం తర్వాత మీడియాను పిలిచి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని మైనంపల్లి వెల్లడించారు.

## ప్రపంచానికి మన దేశం అందించిన

# అరుదైన విద్య కర్ర సాము

**- మారిన పరిస్థితుల్లో ప్రాచీన క్రీడలకు ప్రాధాన్యత లభించడం అభినందనీయం...**

**- ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**

**కర్నూలు** స్పోర్ట్స్. ప్రపంచానికి మన దేశం అందించిన అరుదైన క్రీడా కర్ర సాము(సిలంబం) అని, అలాంటి క్రీడకు ప్రస్తుతం గుర్తింపు లభించడం అభినందనీయమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రలజీస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కర్ర సాము క్రీడా పోటీలను డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ర సాము విద్య క్రీడా సంఘం కార్యదర్శి రాఘవేంద్ర ,గోపి తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆధునిక ఆయుధాలు లేని రోజుల్లోనే కర్ర సాము ద్వారా ప్రత్యర్థులను ఎదుర్కొనే వారని చెప్పారు. ప్రాచీన కాలంలో ఆత్మ రక్షణకు కర్ర సాము ఎంతో ఉపయోగపడేదని వివరించారు. అలాంటి క్రీడకు మళ్లీ పూర్వ వైభవం లభించడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తె ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. క్రీడల్లో పాల్గొంటే తమ పిల్లలు చదువులో వెనుకబడతారు అనే ఆలోచన నుండి తల్లిదండ్రులు బయటికి రావాలని, తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులో మరింత రాణించే అవకాశం ఉందని వివరించారు.

మన దేశం అన్ని రంగాల్లోనూ ముందు ఉందని, క్రీడారంగంలోనూ మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందుకు భావిభారత పౌరులైన విద్యార్థులు క్రీడల్లో క్రమశిక్షణ అంకిత భావంతో సాధన చేసి జాతీయ అంతర్జాతీయ కారులుగా క్రీడాకారులుగా ఎదగాలని చెప్పారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా 18 ఏళ్ల యువకుడైన ప్రగ్యానంద్ అంతర్జాతీయ క్రీడాకారుడైన కార్ల్సన్ తో పోటీ పడటమే నిదర్శనం అని చెప్పారు. విద్యార్థులు గెలుపు ఓటములకు అతీతంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన చెప్పారు. గెలుపు ఓటములు ప్రామానికము కాదని, కేవలం క్రీడల్లో పాల్గొన్నమా లేదా అన్నదే ముఖ్యమని ఆయన వివరించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా చక్కటి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదుగుతారని వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేస్తారని వివరించారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.

# వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచితం

**- ప్రభుత్వ మొబైల్ ఎక్సరే వాహనంలో సద్వినియోగం చేసుకోండి**

**కౌతాళం** పోషకాహారం సరిగ్గా లేనివారు మరియు రెండు మూడు వారాల దగ్గుతో బాధపడుతున్న వారు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మొబైల్ ఎక్సరే వాహనం అందుబాటులో ఉంటుంది కావున ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చి మీ వైద్య ఆరోగ్య మును పరీక్షించుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. వైద్య అధికారి ఆదేశాల మేరకు ఏఎన్ఎం , ఎమ్ ఎల్ హెచ్ పి మరియు మీకు అందుబాటులో ఉండే ఆశ వర్కర్లు గ్రామ ప్రజలకు తెలియపరుస్తూ వారిని ప్రభుత్వ ఆసుపత్రి మొబైల్ ఎక్సరే వాహనంకు పిలుచుకొని వచ్చి వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని కోరారు.


గ్రామ ప్రజలు ఉచితంగా ప్రభుత్వ మొబైల్ ఎక్సరె వాహనంలో వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మరియు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

**- మదర్ తెరిసా జయంతి వేడుకలు**



**కౌతాళం** సమాజ సేవకు ధన , జన బలం అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలని, "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అని చాటి చెప్పిన మహోన్నత మాతృమూర్తి మదర్ తెరిసా అని ప్రతిభ పబ్లిక్ హై స్కూల్ యాజమాన్యం దూద్ భాషా పేర్కొన్నారు.. శనివారం మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకను ప్రతిభ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ఉపాధ్యాయ బృందం మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం ఉందని కాబట్టి ప్రతి విద్యార్థిని బాగా శ్రద్ధగా క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో మానవతా దృక్పథంతో సమాజ సేవ చేస్తూ ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ఆలస్యంగా బన్నీకి
# రామ్ చరణ్ విషెస్

### - నేటిజన్ల ట్రోల్స్‌పై మండిపడ్డ అభిమానులు

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు వరించిన సందర్భంగా టాలీవుడ్ స్టార్స్ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. చిరంజీవి, రాజమౌళి, తారక్, త్రివిక్రమ్‌లతోపాటు పలువురు సెలబ్రిటీలు తమదైన శైలిలో బన్నీకి విష్ చేశారు. రామ్‌చరణ్ కాస్త ఆలస్యంగా శుక్రవారం మధ్యాహ్నం శుభాకాంక్షలు చెప్పారు. అంతే కాదు భార్య ఉపాసనతో కలిసి స్పెషల్‌గా ఒక గిఫ్ట్, పుష్పగుచ్ఛాన్ని పంపారు. దాంతోపాటు ఓ గ్రీటింగ్ కార్డును షేర్ చేశారు. 'డియర్ బన్నీ కంగ్రాట్స్.. నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది.. ఇలాంటివి ఇంకా ఎన్నో నిన్ను వరిస్తాయి. అందుకు నీవు అర్హుడివి కూడా..' అని ఉపాసన రాసుకొచ్చారు. దీంతో అల్లు అర్జున్ కాస్త ఎమోషన్ అయ్యారు. 'థ్యాంక్యూ సో మచ్ అని చెప్పి టచ్ చేశారు' అని రిప్లై ఇచ్చారు. ఇదంతా అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అవార్డు ప్రకటించిన వెంటనే బన్నీకి విషెస్ చెప్పలేదని, కనీసం ట్వీట్ చేయలేదని లేట్ విషెస్ ఎందుకు? ఇద్దరి మధ్య ఏదో గ్యాప్ ఉందని కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. తాజాగా రామ్‌చరణ్, ఉపాసన గిఫ్ట్ పంపి విష్ చేయడం, దానికి బన్నీ ఎమోషన్ కావడం చూసి చరణ్ - బన్నీల మధ్య ఎలాంటి గ్యాప్ లేదని అభిమానులు ట్వీట్స్ చేస్తున్నారు. అంతే కాదు మరికొందరు అయితే గ్యాప్ అంటూ ట్రోల్ చేసే వారికి గట్టి కౌంటర్ ఇచ్చి పడేశారు. 'ట్వీట్ చేయకపోతే విష్ చేయనట్లేనా? విషయం తెలిసిన వెంటనే ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పి ఉండొచ్చుగా' ఆ కోణంలో ఎందుకు ఆలోచించరు? ఇరు కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తారెందుకు... ఎవరు ఏమనుకున్నా.. వారంతా ఓ ఫ్యామిలీకి చెందినవారు. ట్రోల్ చేసినంత మాత్రాన వారి మధ్య బంధాలు బలహీనపడవు' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.

## మా పక్కింట్లో
# అవార్డుల సందడి

### - నన్నూ ఆశీర్వించండి..బ్రహ్మాజీ



సినిమాల్లో తనదైన శైలిలో హాస్యాన్ని పంచుతుంటారు నటుడు బ్రహ్మాజీ. అంతే కాదు సోషల్ మీడియాలోనూ అంతకుమించి హల్‌చల్ చేస్తూ వినోదాన్ని పంచుతుంటారు. తాజాగా ఆయన చేసిన ఓ పోస్ట్ నెటజన్లను కడుపుబ్బ నవ్విస్తోంది. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్ ఏంటంటే.. సంగీత దర్శకుడు కీరవాణి , ఆయన కుమారుడు కాల భైరవకు జాతీయ అవార్డు రావడం వల్ల బ్రహ్మాజీని కూడా అభినందించాలట. ట్విట్టర్ వేదికగా ఆయన కోరికను బయటపెట్టారు. మా పక్కింట్లో ఒక ఆస్కార్ అవార్డు, రెండు జాతీయ అవార్డులు ఉన్నాయి.. అందుకే నన్ను అభినందించండి' అంటూ బ్రహ్మాజీ చేసిన ట్వీట్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది.

దీనిపై నెటిజన్లు సరదాగా కామెంట్లు పెడుతున్నారు. 'మీ పక్కింట్లో ఉంటున్న అవార్డు విజేతలకు శుభాకాంక్షలు అని ఒకరు కామెంట్ చేస్తే 'ఉత్తమ పక్కింటి వ్యక్తి' అవార్డును మీకే ఇస్తామంటూ మరొకరు కామెంట్ చేశారు. ఆర్ఆర్ఆర్ చిత్రానికిగానూ ఉత్తమ నేపథ్య సంగీతానికి కీరవాణికి, ఉత్తమ గాయకుడిగా కాలభైరవకు జాతీయ అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే!

## శతాబ్దాల తెలుగువాళ్ల
# బాకీ ఇక చెల్లు: తనికెళ్ల



69వ జాతీయ పురస్కారాల్లో జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డుకు ఎంపికైన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్నేళ్ళ తెలుగు సినిమా చరిత్రలో ఎవరూ సాధించని లేని ఘనత బన్నీ సాధించాడని అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనను అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలో విలక్షణ నటుడు తనికెళ్ల భరణి స్పందించారు. అల్లు అర్జున్‌ను తనదైన శైలిలో శుభాకాంక్షలు తెలిపారు.అర్జునుడై గురిపెట్టెను..

**అల్లు తన విల్లు... శతాబ్దాల తెలుగువాళ్ల బాకీ ఇక చెల్లు'**

అని చెబుతూ ఓ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అల్లు అర్జున్ 'పుష్ప' చిత్రం కోసం ఎంతగా కష్టపడ్డారో తెలిసిందే!. 'పుష్పరాజ్' పాత్ర కోసం తన యాస, భాష మొత్త మార్చుకున్నారు. తెరపై ఎప్పుడూ స్టైలిష్‌గా కనిపించే ఆయన డీగ్లామర్ పాత్రలో రగ్గ్‌డ్‌గా కనిపించారు. మొరటు మనిషిలా తయారు. తనదైన మేనరిజంతో ప్రేక్షకుల్ని అలరించారు. వీటన్నింటి ఫలితంగానే జాతీయ పురస్కారం దక్కిందని చిత్ర బృందం సంబరాలు చేసుకుంటోంది. సుకుమార్ ఈ ఇప్పుడు ఈ చిత్రానికి కొనసాగింపుగా 'పుష్ప -2' తెరకెక్కిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.

## బన్నీకి అవార్డుతో
# కుటుంబంలో ఆనందం



జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావడంతో అల్లు వారింట సంబురాలు మొదలయ్యాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినిమాలో తొలి నేషనల్ అవార్డు అందుకున్న హీరో బన్నీ కావడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావడంతో అల్లు వారింట సంబురాలు మొదలయ్యాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినిమాలో తొలి నేషనల్ అవార్డు అందుకున్న హీరో బన్నీ కావడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. పుష్ప రాజ్‌గా ఏడాదినర్థం కిందట ఇండియా బాక్సాఫీస్‌ను ఊపేసి.. ఇప్పుడు ఇండియా మొత్తం తనవైపు చూసేలా చేసుకున్నాడు. ఈయన హీరో ఏంట్రా అనే స్థాయి నుంచి హీరో అంటే బన్నీ రా అనే స్థాయికి రావడం, ఇప్పుడు ఏకంగా నేషనల్ అవార్డు గెలుచుకోవడం ఆయన పట్టుదల, శ్రమకు నిదర్శనం. ఇక సోషల్ మీడియాలో బన్నీపై ప్రశంసల ప్రవాహం కొనసాగుతుంది. సినీ ప్రముఖులు సహా రాజకీయ నాయకులు బన్నీపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. క ఇదిలా ఉంటే తాజాగా బన్నీ తన ఇంట్లో ప్రైవేట్ పార్టీని ఏర్పాడు చేశాడు. కుటుంబ సభ్యులతో పాటు అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి హాజరయ్యారు. బన్నీకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టిన పుష్ప థీమ్‌తో ఈ పార్టీ జరిగింది. గంధపు చెక్కల లారీ, పుష్పలో బన్నీ వాడిన గొడ్డలి, తగ్గేదేలే అంటూ పుష్ప థీమ్‌ను పార్టీలో ప్రదర్శించారు. ప్రస్తుతం ఈ పార్టీకి సంబంధించిన కొన్ని ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సుకుమార్ దర్శకత్వం వహించిన పుష్ప సినిమా బాక్సాఫీస్ నెలకొల్పిన రికార్డులు అన్నీ ఇన్నీ కాదు. అసలెలాంటి ప్రమోషన్‌లు చేయకుండా హిందీలో వంద కోట్లు కొల్లగొట్టి బన్నీకు నార్త్‌లో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించిపెట్టింది.ఇంకా రిలీజ్ డేటు కూడా ఖరారు కానీ పుష్ప-2 పై ప్రేక్షకుల్లో మాములు అంచనాల్లేవు. ఎప్పుడొచ్చిన బంపర్ హిట్టవడం ఖాయం అని అప్పుడే బాక్సాఫీస్ లెక్కలు కూడా వేసేస్తున్నారు. బన్నీ ఈ సారి వెయ్యి కోట్లు కొల్లగొట్టడం పక్కా అని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. దానికి తగ్గట్టే సుక్కు సైతం సినిమాను వేరే లెవల్‌కు తీసుకెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ వీడియో టాలీవుడ్‌తో సహా అన్ని వుడ్‌లలోనూ సంచలనాలు సృష్టించింది. జస్ట్ గ్లింప్సే ఆ రేంజ్‌లో ఉంటే సినిమా ఇంకా ఏ లెవల్లో ఉండబోతుందో అని తెగ ఆసక్తితో ఉన్నారు.



# రాజకీయ రూమర్స్ ఆపండి

### - రాహుల్ సిప్లిగంజ్



గత కొన్ని రోజులుగా సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు రూమర్స్ వస్తున్న నేపథ్యంలో తాజాగా అయన స్పందించారు. ప్రతి ఒక్కరికి ఒక విషయంలో క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. నేను ఎలాంటి రాజకీయాల్లోకి వెళ్లడం లేదు. గోషామహల్ నియోజకవర్గం నుంచి నేను ఎమ్మెల్యే గా పోటీ చేయబోతున్నట్లు రూమర్లు వస్తున్నాయి. కొన్ని రోజుల నుంచి వైరల్ అవుతున్న ఈ వార్తల్లో నిజం లేదు. ఎలాంటి వాస్తవం లేదు. నేను అన్ని పార్టీల రాజకీయ నాయకులని గౌరవిస్తాను. నేను ఆర్టిస్ట్ ని, వినోదం అందించడమే నా పని. నేను జీవితాంతం ఆర్టిస్ట్ గానే ఉంటాను. అన్ని మీడియా ఛానల్స్ లో, యూట్యూబ్ ఛానల్స్ లో నా గురించి ఈ ఫేక్ న్యూస్ ఎందుకు వైరల్ అవుతున్నాయో అర్థం కావడం లేదు. సంగీతంలోనే నా కెరీర్ కొనసాగిస్తాను. ఇండస్ట్రీలో నేను చేయాల్సి పని చాలా ఉంది. ఏ పార్టీ నుంచి రాజకీయ నాయకులు నన్ను కలవడం కానీ.. నేను వారిని కలవడం కానీ జరగలేదు. ఇలాంటి రూమర్స్ సృష్టించడం ఆపండి' అంటూ రాహుల్ సిప్లిగంజ్ తన గురించి వస్తున్న రూమర్స్ పై వివరణ ఇచ్చారు.

## ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్
# 'హలో బేబీ' చిత్రం ప్రారంభోత్సవం

ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాంద్రేగుల ఆదినారాయణ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నంబర్.7 చిత్రం "హలో బేబీ". ఈ చిత్రం ప్రారంభోత్సవం ప్రముఖ దర్శకుడు యాదకుమార్ క్లాప్ తో ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో అరోరాశ్రీ హీరోయిన్ గా ప్రముఖ పాత్రలో నటిస్తుంది. ఈ సందర్భంగా నిర్మాత కాంద్రేగుల.." ఆదినారాయణ మాట్లాడుతూ ఇప్పటికి ఆరు చిత్రాలు నిర్మించాను. డిస్ట్రిబ్యూటర్ గా అనేక చిత్రాలను రిలీజ్ చేసాను. ఇది నా బ్యానర్ లో ఏడవ సినిమా. దర్శకుడిగా రాంగోపాల్ రత్నంను వెండితెరకు పరిచయం చేస్తున్నాను. ఈ చిత్రం కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.కెమెరామెన్ గా రమణ, మ్యూజిక్ డైరెక్టర్ గా నితిన్, ఎడిటర్ గా సాయిరాం తాటిపల్లి తదితర టాలెంటెడ్ టెక్నీషియన్స్ మా చిత్రానికి పనిచేస్తున్నారు" అన్నారు. దర్శకుడు రాంగోపాల్ రత్నం మాట్లాడుతూ.." ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రం. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ అరోరాశ్రీ కి మంచి పేరు వస్తుంది, ఇలాంటి మంచి కథతో చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ కథ వినగానే కచ్చితంగా చేయాలి అనే సంకల్పంతో ఈ సినిమాను కసితో చేస్తున్నాను" అన్నారు.

# తిట్టడంలో పోటీపడుతున్న నేతలు




**సిద్దిపేట** (ప్రశ్న న్యూస్): కాంగ్రెస్, బీజేపీ నేతలు నాయకులు తిట్టడంలో పోటీపడుతుంటే.. సీఎం కేసీఆర్ పుట్లకొద్దీ వడ్లు పండించడంలో పోటీపడుతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తిట్టడమే రాజకీయంగా పెట్టుకున్న వీరు తెలంగానలో ఒక్క ఛాన్స్ అంటూ వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిద్ధిపేట నియోజకవర్గ పరిధిలోని రాంపూర్ గ్రామంలో మంత్రి హరీశ్‌రావు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన మంత్రికి గ్రామస్తులు బతుకమ్మలు, డప్పుచప్పుళ్లు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. గుర్రం బండి ఎక్కి గ్రామ ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకే తమ ఓటు అంటూ మంత్రికి పలువురు ఏక్రగీవ తీర్మాన కాపీలను కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం గ్రామానికి వచ్చిన తనకు ఏకగ్రీవ తీర్మానం అందించి గ్రామం చిన్నదైనా.. గ్రామస్తులది పెద్ద మనసు అని నిరూపించుకున్నారన్నారు. రాంపూర్ గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవ తీర్మానం చేసిన మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడోసారి సిద్ధిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చిన తర్వాత వచ్చిన మొట్టమొదటి గ్రామం రాంపూర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత రాంపూర్‌లో యాసంగి పంట 18 లారీల ధాన్యం పండించారన్నారు.మూడు గంటల కరెంటు చాలంటున్న వారు తెలివితో మాట్లాడుతున్నారా? లేదా? ప్రజలే ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు తప్పాయని, గతంలో ఎండాకాలం వచ్చిందంటే రాంపూర్ గ్రామంలో బోరు బండ్ల మోత మోగేదని గుర్తు చేశారు. ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు అమలు పరుస్తూ అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందు వర్షాలు రాక కప్పతల్లి ఆట ఆడేవారని, ఇప్పుడు కాలంతో సంబంధం లేకుండా చెరువులు కాలువల్లో నీటిని సీఎం కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థాయిలో తెలంగాణ ఉందని తెలిపారు. రైతు అర్ధాంతరంగా చనిపోతే రూ.5లక్షల ఆర్థిక సాయం అందించేందుకు కుటుంబానికి పెద్దన్నలా నిలుస్తున్నాడన్నారు. రాంపూర్ గ్రామానికి ఎలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన రఘోత్తం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కడుపులో పడ్డ బిడ్డనుంచి అందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల విద్యలను సిద్దిపేటలోనే అందిస్తున్నామన్నారు. గ్రామంలో సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 42 మందికి సాంక్షన్ వచ్చిందని, ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా తర్వాత ఫేజ్‌లో అందిస్తామని హామీ ఇచ్చారు. అంజన్న గుడికి నా వంతు సహాయం ఇస్తానని, మంచిరోజు చూసి పని ప్రారంభించుకోవచ్చన్నారు. నెలరోజుల్లో రుణమాఫీ పూర్తిగా అయిపోతుందని, గతంలో ఏడు ఓట్లు తప్ప మిగతా బీఆర్ఎస్‌కే పడ్డాయని, ఇప్పుడు ఏడు కూడా పోకుండా చూడాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నాయకులు తిట్టడంలో పోటీపడుతుంటే.. సీఎం కేసీఆర్ పుట్లకొద్దీ వడ్లు పండించడంలో పోటీపడుతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని రాంపూర్ గ్రామంలో మంత్రి హరీశ్‌రావు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన మంత్రికి గ్రామస్తులు బతుకమ్మలు, డప్పుచప్పుళ్లు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. గుర్రం బండి ఎక్కి గ్రామ ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకే తమ ఓటు అంటూ మంత్రికి పలువురు ఏక్రగీవ తీర్మాన కాపీలను కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం గ్రామానికి వచ్చిన తనకు ఏకగ్రీవ తీర్మానం అందించి గ్రామం చిన్నదైనా.. గ్రామస్తులది పెద్ద మనసు అని నిరూపించుకున్నారన్నారు. రాంపూర్ గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవ తీర్మానం చేసిన మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడోసారి సిద్ధిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చిన తర్వాత వచ్చిన మొట్టమొదటి గ్రామం రాంపూర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత రాంపూర్‌లో యాసంగి పంట 18 లారీల ధాన్యం పండించారన్నారు. మూడు గంటల కరెంటు చాలంటున్న వారు తెలివితో మాట్లాడుతున్నారా? లేదా? ప్రజలే ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు తప్పాయని, గతంలో ఎండాకాలం వచ్చిందంటే రాంపూర్ గ్రామంలో బోరు బండ్ల మోత మోగేదని గుర్తు చేశారు. ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు అమలు పరుస్తూ అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతు అర్ధాంతరంగా చనిపోతే రూ.5లక్షల ఆర్థిక సాయం అందించేందుకు కుటుంబానికి పెద్దన్నలా నిలుస్తున్నాడన్నారు. రాంపూర్ గ్రామానికి ఎలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన రఘోత్తం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కడుపులో పడ్డ బిడ్డనుంచి అందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల విద్యలను సిద్దిపేటలోనే అందిస్తున్నామన్నారు. గ్రామంలో సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 42 మందికి సాంక్షన్ వచ్చిందని, ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా తర్వాత ఫేజ్‌లో అందిస్తామని హామీ ఇచ్చారు. అంజన్న గుడికి నా వంతు సహాయం ఇస్తానని, మంచిరోజు చూసి పని ప్రారంభించుకోవచ్చన్నారు.

# విస్తరించనున్న కోకాకోలా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) : తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. పలు కొత్త కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తుండగా, ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన పలు కంపెనీలు.. తమ ప్లాంట్లను మరింత విస్తరించేందుకు సిద్ధమవుతున్నాయి. కోకాకోలా సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులను రెట్టింపు చేసింది. సిద్దిపేటలోని ప్లాంట్‌ను మరింత విస్తరించాలని కోకాకోలా సంస్థ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో కొకాకోలా సంస్థ తన ప్రణాళికను తెలియజేసింది. తమ సంస్థకు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్ భారత్ అని.. ఇక్కడ తమ వ్యాపార కార్యకలాపాలు మరింత విస్తరించే వ్యూహంలో ముందుకు పోతున్నామని కోకాకోలా సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ మేక్ గ్రివి తెలిపారు. అందులో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్లు ఆయన మంత్రి కేటీఆర్‌కి తెలియజేశారు. సిద్దిపేటలోని ఎ÷–లాంట్‌ను మరింత విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో తాజాగా రెండో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపింది. కరీంనగర్ లేదా వరంగల్ ప్రాంతంలో ఈ తయారీ కేంద్రం వచ్చే అవకాశం ఉందని సంస్థ తెలియజేసింది. ప్రతిపాదిత నూతన తయారీ ఎ÷–లాంట్ పెట్టుబడితో కలుపుకుంటే తెలంగాణలో కోకాకోలా సంస్థ దాదాపుగా 2500 కోట్లకు పైగా పెట్టుబడులను పెట్టినట్లు అవుతుందని కోకాకోలా సంస్థ మంత్రి కేటీఆర్‌కు తెలిపింది.తెలంగాణ రాష్ట్రానికి అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయనడానికి తాజాగా కోకాకోలా సంస్థ ప్రకటించిన అదనపు పెట్టుబడి సాక్ష్యంగా నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకవైపు ఐటీ, ఐటీ అనుబంధ రంగాలతో పాటు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ అనుబంధ రంగాలే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్ డిఫెన్స్ వంటి రంగాల్లోనూ భారీగా పెట్టుబడులను తెలంగాణ ఆకర్షించిందని అన్నారు. తాజాగా అంతర్జాతీయ దిగ్గజ సంస్థ కోకాకోలా తెలంగాణ రాష్ట్రంలో తన పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే సంస్థ ప్రతిపాదిస్తున్న నూతన రెండో తయారీ కేంద్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని కోకాకోలా సంస్థ ఉపాధ్యక్షులు

# బీఆర్ఎస్ పార్టీలో ఎగసిపడుతున్న అసంతృప్తి జ్వాలలు

- అసంతృప్తి జ్వాలలో సీనియర్ నాయకులు
- ప్రత్యమ్నయ పార్టీల వైపు నాయకుల చూపు
- కేసీఅర్ అణచివేతకు గురైన పలువురు సీనియర్ నాయకులు
- పార్టీలో గుర్తింపు లేదు, టికెట్ రాలేదు అధినేతను కలిసే అవకాశం లేదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఅర్ఎస్ లో నాయకుల పరిస్థితి అగమ్యగేచరంగా మారింది, నమ్ముకుని వస్తే టికెట్ దక్కలేదు. పార్టీలో సముచిత స్థానం దక్కలేదు.అధినేతను కలిసే పరిస్థితి లేదు. ముందు ముందు ఇంకెంత దిగజారాల్సి వస్తుందో, మరోప్రక్క ప్రత్యామ్నాయ వేదిక వైపు వెళ్లి పోవాలని అనుచరుల నుండి ఒత్తిడి. ఈ నేపథ్యంలో ఆ నాయకుల పరిస్థితి గోటు చుట్టుపై రోకటి పోటు లాగా మారింది. బీఅర్ఎస్ లోఉండాలంటే మనసు ఒప్పడం లేదు. ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళ్లాలంటే ప్రజలు ఏమనుకుంటారో అన్న భయం నిలువనీయడం లేదు. దీంతో ఇన్ని సంశయాల మధ్య ఇప్పుడేం చేయాలో వారికి అంతు పట్టడం లేదు. రాష్ట్రంలో ఈ పరిస్థితిని చాలా మంది రాజకీయ నాయకులు ఎదుర్కొంటున్నారు. పార్టీని నమ్ముకుని వచ్చిన జెండా మోసే కార్యకర్త బతుకుల మారింది పరిస్థితి. అమరుల కుటుంబాలకు, ఉద్యమ నాయకులకు ఏమాత్రం చోటు లేదని అర్థమైపోయింది. ఈ నేపద్యంలో పరిస్థితి సమీక్షిస్తేకరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డికి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. కేసీఅర్ ను నమ్ముకుని పార్టీలోకి వచ్చిన అయనకు ఆశించినంత ప్రాధాన్యం ఏమాత్రం దక్కడం లేదు. దీంతో ఆయన అసంతృప్తి రాగాన్ని అందుకున్నారు. మరోవైపు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఅర్ఎస్ లో రాజరిక ధోరణి నడుస్తుందంటు ఇప్పటికే పార్టీకి దూరమయ్యారు. మరో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు రాజకీయ భవిష్యత్తు కూడా పూర్తి సందిగ్ధంలో పడింది. టిడిపిలో మంత్రిగా వ్యవహరించిన మోత్కుపల్లి ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ లో చేరారు. ఆ సమయంలో ఆలేరు లేదా మరోచోట ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ఒకవేళ అది సాధ్యం కాకపోతే మరో పదవి అయిన ఇస్తామని కేసీఆర్ ఆయనకు హామీ ఇచ్చారు. హుజరాబాద్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ మోత్కుపల్లికి సమచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ పథకం అమలుపై ఆయనతో చర్చించారు. కాని హుజురాబాద్ ఉప ఎన్నిక తర్వాత మోత్కుపల్లి ఎక్కడా తెరపై అసలు కనిపించలేదు. అలాగే వచ్చే ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన పేరు జాబితాలో కూడా లేదు. ఆలగే వేరే పదవి ఇచ్చే అంశంపై అధిష్టానం అసలు స్పందించడం లేదు. దీంతో ఆయన దారి ఇప్పుడు ఏంటి అనే ప్రశ్న నెలకొంది. ఇక కేసీఆర్ ను నమ్ముకొని పార్టీలోకి వస్తే మోసం చేశారంటు ఇటీవలే ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక 2014 ఎన్నికల్లో ఖమ్మం నుంచి టీడీపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరావును పార్టీ బలోపేతం కోసం అంటు బీఅర్ఎస్ లో చేర్చుకొని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మరీ మంత్రిని చేశారు. 2016 ఉప ఎన్నికల్లో పాలేరు స్థానంలో గెలిచిన తుమ్మల నాగేశ్వరావు 2018 ఎన్నికల్లో బీఅర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ సమయంలో ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి బీఅర్ఎస్ లో చేరారు. అప్పటి నుండి బీఅర్ఎస్ లో తుమ్మలకు ప్రాధాన్యం పూర్తిగా తగ్గిపోయింది. అయితే జనవరిలో ఖమ్మం లో నిర్వహించిన బీఅర్ఎస్ ఆవిర్భావ సభ సమయంలో కేసీఅర్ తన దూతగా తుమ్మల వద్దకు మంత్రి హరీష్ రావును పంపించి పలు హామీలు ప్రకటించారు. అనంతరం తుమ్మల నాగేశ్వంరావు ను కేసీఆర్ అసలు పట్టించుకోలేదు. ఇక నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఇక టికెట్ దక్కలేదని అసంతృప్తితో ఉన్న తుమ్మల వద్దకు ఎంపీ నామా నాగేశ్వ రరావు, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావును పంపించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇక కేసీఆర్ చేసిన మోసాన్ని తట్టుకో లేకనే శుక్రవారం తుమ్మల నాగేశ్వర రావు బల ప్రదర్శన చేశారని ఆయన అనుచరులు అంటు న్నారు. ఇక మునుగోడు ఉప ఎన్నికల సమయంలో పార్టీలోకి చేర్చుకున్న స్వామి గౌడ్, దాసోజు శ్రావణ్ లలో కేవలం శ్రావణ్ ఒక్కరికే ఎమ్మెల్సీ పదవి దక్కింది. గతంలో తనకు ప్రాధాన్యం దక్కలేదంటు బీజేపిలో చేరిన స్వామి గౌడ్ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తిరిగి బీఅర్ఎస్ లో చేరారు. అయితే ఇప్పుడు ఆయన పరిస్థితి ఏమిటో అంతు పట్టకుండా ఉంది. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 2014లో బీఅర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందిన జలగం వెంకట్రావుకు ఈసారి కొత్తగూడెం స్థానం దక్కక పోగా ఇప్పుడు ఆయన దారి ఎటు అనేది చర్చనీయాంశంగా ఉంది. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం టికెట్ దక్కలేదన్న అసంతృప్తితో తిరుగుబాటు జండా ఎగరేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కూడా పునరాలోచనలో పడ్డారు. ఖమ్మంలో బీఅర్ఎస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన బొమ్మెర రామ్మూర్తికి కేసీఆర్ ఈసారి కూడా మొండిచేయి చూపించారు. పటాన్ చెరువు అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని ఆశించిన నీలం మధు ముదిరాజ్ కి కూడా భంగపాటే ఎదురయింది. వీరంతా ప్రత్యామ్నాయ వేదికల వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది.ముందుముందు ఇంకెంత మంది బయటకు వస్తారో బయట పడనుంది.

# ఖైరతాబాద్ ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించండి

- పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి టికెట్లు ఇవ్వండి
- పార్టీ పేరు చెప్పి ఎమ్మెల్యే అయిన తర్వాత స్వలాభం కోసం పార్టీ మారిన వారు ఎంతోమంది
- నేను పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఇప్పటికీ సేవ చేస్తున్నాను
- పార్టీ ఎమ్మెల్యే టికెట్లు సీనియర్లకి ఇవ్వాలి, కొత్తగా వచ్చిన వారికి ఇవ్వద్దు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు అయిన తర్వాత సొంత లాభం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ కార్యకర్తలు చిత్తుగా ఓడించాలని అదేవిధంగా పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్లకు ఈసారి ఎమ్మెల్యే టికెట్ కచ్చితంగా కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుకర్ యాదవ్ కోరారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు గా రేవంత్ రెడ్డి నియామకం అయినా దగ్గర నుండి నేటి వరకు ఖైరతాబాద్ లో కాంగ్రెస్ బలోపేతం కొరకు అనేక కార్యక్రమములు చేశానని కాంగ్రెస్ సీరియల్ నాయకుడు మధుకర్ యాదవ్ పేర్కొన్నారు.జిహెచ్ఎంసి కార్పొరేషన్ లో వచ్చిన వరదల వల్ల నష్ట పోయిన కుటుంబల విషయం లో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నా చేయడం జరిగిందన్నారు.దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను నిరసిస్తూకాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేర ధర్నా చేయడం జరిగిందన్నారు.రాహుల్ గాంధీ మీద సోనియా గాంధీ మీద నేషనల్ హెరాల్డ్ కేసు విషయం లో ఈడి వైఖరిని నిరసిస్తూ ధర్నా చేసామన్నారు.రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు అయినా తరువాత మొదటి సారి సభ అయినా ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయడంలో మా ఖైరతాబాద్ తరపున నేను ముఖ్య పాత్ర పోషించానని తెలిపారు.రాహుల్ గాంధీ గాంధీ భవన్ లో నిర్వహించిన 300 డెలిగేట్స్ మీటింగ్ లో పాల్గొన్న అన్నారు.వరంగల్ సభను విజయవంతం చేయడం లో నా వంతు పాత్ర పోషించానన్నారు. భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీ తో కలిసి పాదయాత్ర చేయడం జరిగిందన్నారు.రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం విషయం లో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేశాను అన్నారు.గతం లో ఏఐసీసీ ఇంచార్జి గా పని చేసిన మాణిక్ ఠాకూర్ కి నేను పార్టీ కోసం పని చేసిన విషయం తెలుసు ననిఅప్పటి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి నేను పార్టీ కోసం ఖైరతాబాద్ లో ఎంత కష్ట పడ్డానో తెలుసు అని మధుకర్ యాదవ్ అన్నారు.ప్రస్తుత ఇంచార్జి మానిక్ రావు టాక్రె ని కూడా కలిసి నేను చేసిన పనులు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే బీసీ నాయకుడు అయినా దానం నాగేందర్ కి పని చేశాననిగత ఎలక్షన్ లో టికెట్ కోసం ఆశించాను కానీ పార్టీ పెద్దలు అయిన బోసురాజు, భక్త చరణ్ దాస్ , నారాయణ స్వామి నన్ను పిలిపించుకుని పార్టీ టికెట్ ఇచ్చినా వారికీ పని చేయాలి అని సూచన చేసారు.పార్టీ మీకు తప్పక న్యాయం చేస్తుంది అని చెప్పారు. నేను అలాగే వారికీ పని చేశాను కానీ వారు పదవుల కోసం పార్టీ మారారు.నేను పార్టీ ని అలాగే ఖైరతాబాద్ లో ముందుకు నడిపిస్తున్నకావున కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని ఈ సారి అవకాశం ఇవ్వాలి అని మధుకర్ యాదవ్ కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588